
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



CORPORATE COMMERCE™
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios

CA. China Masthan T
www.corporatecommerce.in
94188 66666



సంపుటి : 23 | సంచిక : 290 | ది. 26-1-2025 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# పెట్టుబడిదారులకు ఏపీ స్వర్గధామం

- రానున్న రోజుల్లో ప్రపంచ దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు
- గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా ముందుకెళుతున్నాము.
- ఏపీకి గూగుల్ వస్తే గేమ్ ఛేంజర్ అవుతుంది
- అగ్రిటెక్, మెడ్‌టెక్ రంగాలపై బిల్ గేట్స్ తో చర్చించాం
- పెట్టుబడులకు నెట్వర్క్ చేయడానికి దావోస్ పర్యటన ఉపయోగపడింది
- వ్యవస్థలను విధ్వంసం చేసినవాళ్లు మాపై విమర్శలా?

## దావోస్ పర్యటన వివరాలు వెల్లడించిన సీఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి,జనవరి 25 (వార్తాప్రభ) :** విధ్వంసమైన ఏపీని గాడిలో పెడుతున్నాం. కేవలం 7 నెలల్లోనే ఏపీ బ్రాండ్ ను పునరుద్ధరించాం. దావోస్ పర్యటన విజయవంతమైంది. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రాబోతున్నాయి. భవిష్యత్ లో ఏపీని పెట్టుబడులకు స్వర్గధామంగా తయారుచేస్తాం. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ లో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా ముందుకెళు_న్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. దావోస్ పర్యటన వివరాలను సీఎం చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో మీడియాకు వివరించారు.

**భారత్ నుంచి దావోస్ వెళ్లాలనే నిర్ణయం నాదే..** దావోస్ నాకు కొత్త కాదు. ఈ దేశంలో మొదటిసారి దావోస్ కి వెళ్లాలని నిర్ణయించిందింది నేనే. 1995లో నేను ముఖ్యమంత్రి అయ్యాను. 1997 నుంచి దావోస్ క్రమం తప్పకుండా వెళ్లాను. 1991లో ఆర్థిక సంస్కరణలు రాగా 1995లో ఇంటర్నెట్ విప్లవం వచ్చింది. మొదట్లో దావోస్ కి వెళ్లేప్పుడు మాకు చాలా ఇబ్బందులు వచ్చేవి. హైదరాబాద్ అని చెప్తే...ఏ హైదరాబాద్..పాకిస్తాన్ లోదా అని అడిగేవారు. పెట్టుబడులు పెట్టమని అడిగితే ...హైదరాబాద్ కి ఎలా రావాలని అడిగేవారు. అప్పట్లో అలా ఉండేది పరిస్థితి. దావోస్ వచ్చేందుకు మన దేశ రాజకీయ నాయకులు పెద్దగా ఇష్టపడేవారు కాదు. దావోస్ అంటే డబ్బున్నవాణ్ణే సమావేశమవుతారు...మనం వెళితే రిచ్ గా భావించి ఓట్లు పడవని భయపడేవారు. నా తర్వాత కర్ణాటక నుంచి ఎస్ ఎం కృష్ణ వచ్చారు. నాకూ ఆయనకు పోటీ ఉండేది. ఆయన బెంగుళూరు గురించి నేను హైదరాబాద్ గురించి ఎక్కువగా ప్రమోట్ చేసేవాళ్లం. హైదరాబాద్ లో ఏముందని ప్రశ్నించిన ఎస్ ఎం కృష్ణ ఆ తర్వాత.... ఏపీ సీఎం తో కలిసి పనిచేస్తానని స్వయంగా చెప్పారు. ఒకప్పుడు హైదరాబాద్ ప్రమోట్ చేశావు...ఇప్పుడు ఏపీకి ప్రమోట్ చేస్తున్నావు కదా అని మొన్నటి దావోస్ పర్యటనలో బిల్ గేట్స్ నన్ను అడిగారు.

**నాడు ఐటీ - నేడు ఏఐ..** నేను 4వ సారి సీఎం అయ్యాక ఏపీ బ్రాండ్ ను ప్రపంచమంతా ప్రమోట్ చేస్తు న్నాను. పరిశ్రమలు స్థాపనకు, పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, అనుకూలతలను వివరిస్తున్నాను. దావోస్ పర్యటనలో 27 సమావేశాల్లో నేను పాల్గొన్నాను. 4 రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సులు , 3 కాంగ్రెస్ సెషన్స్ కి హాజరయ్యారు. మంత్రులు లోకేష్, భరత్ ...33 మీటింగ్స్ లో పాల్గొన్నారు. 5 రౌండ్ టేబుల్స్, 4 కాంగ్రెస్ సెషన్స్ కి లోకేష్ హాజరయ్యారు. ఒక యూన్ హ్యాబిటెడ్ యునైటెడ్ నేషన్స్ అండర్ సెక్రటరీ మీటింగ్ జరిగింది. కాంగ్రెస్ సెషన్ లో ఎనర్జీ , ఏఐ గురించి చర్చించాము. మహారాష్ట్ర, తెలంగాణ ముఖ్యమంత్రులతో కలిసి అడ్రస్ చేశాను. రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ లో గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ గురించి చర్చించాము. ఏపీని పెట్రో కెమికల్ హబ్ గా తయారుచేసే అంశంపై చర్చించాము. ఏపీకి విశాలమైన సముద్రతీరం ఉంది. దాన్ని ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై దృష్టి పెట్టాం.



**పెట్టుబడులకు స్వర్గధామం ఏపీ..** రాబోయే రోజుల్లో ఏపీకి భారీగా పెట్టుబడులు రాబోతున్నాయి. ఈ సారి దావోస్ లో గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, నేచర్ ఫామింగ్, ఏఐ, డీప్ టెక్ గురించే అందరూ మాట్లాడారు. ప్రపంచంలోని ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు ఒక చోట కలిసే కేంద్రం దావోస్. సివిల్ ఏవియేషన్ జ్యూరిక్, పెట్రోలియమ్ గ్యాస్ మలేషియన్ కంపెనీ, డీపీ వరల్డ్, ఏపీ మోలార్, మెరెస్క్, డెమెన్ హెూల్డింగ్ బీవీ, గ్లోబల్ హెడ్, వాల్ మార్ట్ , పెప్సికో వంటి కంపెనీల ప్రతినిధులను కలిశాను. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించాను. అమరావతిలో పాటు రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీకి ఉన్న అవకాశాలను వివరించాము. రూ. 96 వేల కోట్ల పెట్టుబడితో రామాయపట్నంలో పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ను బీపీసీఎల్ ఏర్పాటు చేయబోతోంది. అనకాపల్లి దగ్గర రూ. 1.35 లక్షల కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కాబోతోంది. అలాగే రూ. 1.87 లక్షల కోట్లతో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయబోతోంది. కాకినాడ కేంద్రం గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయబోతోన్నాము. గ్రీన్ ఎనర్జీలో రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా పెట్టుకున్నాము. సీఐఐ, ఐఎండీ సహకారంతో అమరావతిలో గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నాము. సింగపూర్ లో బిజినెస్ స్కూల్ లో ఐఎండీ బెస్ట్ యూనివర్సిటీ . ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన విద్యాసంస్థలను వారే మన అమరావతికి తీసుకొస్తారు. న్యాచురల్ ఫామింగ్ లో ఏపీ దేశానికే నమూనాగా తయారుచేయాలని ప్రణాళిక సిద్ధం చేశాము.

**ప్రధాని మోదీ నాయకత్వంలో బలమైన శక్తిగా భారత్ ..**భవిష్యత్ లో మనదేశానికి ప్రపంచ వ్యాప్తంగా స్వర్ణయుగం రాబోతోంది. యువత మనకు అదనపు బలం. జీడీపీ వృద్ధిరేటులోనూ మన దేశం సుధీర్ఘ కాలం అగ్రస్థానంలో నిలవబోతోంది. ఆనాడు హైటెక్ సిటీని 14 నెలల్లో కట్టాము. నేటికీ ఐటీ అంటే హైటెక్ సిటీనే . సైబరాబాద్ నగరాన్నే నిర్మించాం. ఆనాడు మేము మీడియా సిటీ మొదలుపెడితే మీరు హైటెక్ సిటీ నిర్మించారని దుబాయ్ లో కొందరు పారిశ్రామిక వేత్తలు గుర్తుచేశారు. 1995 ఐటీ...2025లో ఏఐ అని నేను దావోస్ లో చెప్పాను. ఆనాడు నేను ప్రపంచమంతా తిరిగి ఐటీ గురించి చెప్పి హైదరాబాద్ కు కంపెనీలు తీసుకొచ్చాను. హైస్కూళ్లు లేని రంగారెడ్డి జిల్లాలో 200 ఇంజనీరింగ్ కాలేజీలు తెచ్చాను. దీని వల్ల చదువుకున్న యువత వచ్చారు. అవకాశాలు వచ్చాయి.

# నా రాజీనామాతో కూటమి లబ్ధి పొందుతుంది - విజయసాయిరెడ్డి

**అమరావతి,జనవరి 25 (వార్తాప్రభ) :** వ్యక్తిగత కారణాలతోనే వైసీపీ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశానని విజయసాయిరెడ్డి తెలిపారు. రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌కు రాజీనామా లేఖ సమర్పించానని.. దాన్ని ఆయన ఆమోదించారని చెప్పారు. శనివారం ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో విజయ సాయిరెడ్డి మాట్లాడారు. ఇంకా మూడున్నరేళ్ల పదవీ కాలం ఉన్నప్పటికీ రాజీనామా చేశాను. రాజీనామా మాత్రమే కాదు.. రాజకీయాల నుంచి కూడా వైదొలగాలని నిర్ణయించుకున్నాను. వైసీపీ 2019లో 151 స్థానాలు సాధించింది. 2024 ఎన్నికల్లో ఆ పార్టీకి 40 శాతం ఓటింగ్ వచ్చింది. జగన్ అత్యంత ప్రజాదరణ గల నాయకుడు. నాలాంటివాళ్లు వెయ్యి మంది వీడినా ఆయనకు ఉన్న ఆదరణ తగ్గదనేది నా ఉద్దేశం. రాజీనామా నిర్ణయాన్ని లండన్ పర్యటనలో ఉన్న జగన్‌కు ఫోన్‌లో వివరించాను. వైసీపీకి 11 మంది ఎమ్మెల్యేల బలమే ఉంది. నా రాజీనామాతో కూటమి లబ్ధి పొందుతుందని విజయసాయిరెడ్డి అన్నారు.



**రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయి రాజీనామా..** అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు విజయసాయిరెడ్డి సమాధానమిచ్చారు. "సుదీర్ఘ రాజకీయ జీవితంలో నాకు తెలిసి ఏరోజూ అబద్ధాలు చెప్పలేదు. హిందూ ధర్మాన్ని, వెంకటేశ్వరస్వామిని నమ్మిన వ్యక్తిగా అబద్ధాలు చెప్పను. వైఎస్ కుటుంబంతో నాలుగు దశాబ్దాలుగా అనుబంధముంది. వైఎస్ రాజారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, జగన్..ఇలా మూడు తరాలుగా ఆ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. వారితో విభేదాలు లేవు. భవిష్యత్తులోనూ రావు. 2011 ఆగస్టు 10న ఎఫ్ఐఆర్ ఫైల్ చేశారు. ఆ కేసుల్లో అప్రూవర్‌గా మారాలని ఎంత బలవంతపెట్టినా నిరాకరించాను. దైవాన్ని నమ్మిన వ్యక్తిగా నమ్మకద్రోహం, మోసం చేయడం నాకు తెలియదు.

**నాకు ఏ వ్యాపారాలు లేవు..** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాపై కాకినాడ సీపోర్టుకు సంబంధించిన కేసు పెట్టారు. లుక్ అవుట్ నోటీసు జారీ చేశారు. ఈడీ విచారణకు హాజరయ్యాను. కేవీ రావుతో సన్నిహిత సంబంధాలు, వ్యాపార లావాదేవీలు లేవని చాలా స్పష్టంగా చెప్పాను. కేవీ రావు చెప్పేది నిజమైతే ఆయన తన పిల్లలపై ప్రమాణం చేయాలి. కేసు పెట్టాకే కాకినాడ సీపోర్టు లావాదేవీల విషయం తెలిసింది. విక్రాంత్‌రెడ్డితో నాకున్న పరిచయం తక్కువ. నాకు ఏ వ్యాపారాలు లేవు.. నేను దేనిలోనూ భాగస్వామిని కాదు. 365 రోజులూ పార్టీ కోసమే పనిచేశా. వ్యాపార లావాదేవీలపై నాతో మా వియ్యంకుడు ఏరోజూ చర్చించలేదు. కుటుంబ వ్యవహారాలు బాగుండాలంటే ఆర్థిక, వ్యాపార లావాదేవీలు ఉండకూడదని బలంగా నమ్ముతా.

**అలాంటప్పుడు కేసులు ఎందుకు మాఫీ చేస్తారు?..** రాజకీయాల నుంచి తప్పుకొంటే ఇంకా బలహీనుడిని అవుతాను. అలాంటప్పుడు కేసులు ఎందుకు మాఫీ చేస్తారు?నన్ను ఎందుకు తప్పిస్తారు? నేను రాజకీయాల్లోకి వచ్చినప్పటికీ, ఇప్పటికీ పరిస్థితులు వేరు. రాజ్యసభ ఎంపీగా అటు రాష్ట్రానికి, ఇటు పార్టీకి న్యాయం చేయలేను. నాకంటే శక్తి సామర్థ్యాలు ఉన్న వ్యక్తులు రాజ్యసభకు వస్తే రాష్ట్రానికి ఉపయోగపడతారనే కారణంతో రాజీనామా నిర్ణయం తీసుకున్నాను. నాకు ఎవరిపైనా కోపంలేదు. రాజీనామాలో ఎవరి ఒత్తిడీ లేదు. ఎవరికీ భయపడే తత్వం నాది కాదు. దేన్నైనా ధైర్యంగా ఎదుర్కొంటానని విజయసాయిరెడ్డి అన్నారు.

# దేశ ఉజ్వల భవిష్యత్తు నిర్మాణానికి ఓటు హక్కు వినియోగం ముఖ్యం

- బాధ్యతాయుత పౌరునిగా ప్రతి ఎన్నికల్లోనూ ఓటు హక్కు వినియోగించుకోవాలి
- అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో మనం ఉండటం గర్వకారణం
- విస్తృత అవగాహన కార్యక్రమాలతో గత ఎన్నికల్లో గణనీయంగా 81 శాతం ఓటింగ్ నమోదు
- ఘనంగా 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రత్యేక కార్యక్రమం
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్








**విజయవాడ,జనవరి 25 (వార్తాప్రభ) :** దేశ ఉజ్వల భవిష్యత్తు నిర్మాణానికి ఓటు హక్కు వినియోగం ఎంతో ముఖ్యమని.. దేశ పౌరునిగా ప్రతి ఎన్నికల్లోనూ నిబద్ధతతో ఓటు హక్కు వినియోగించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్నారు. శనివారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో 15 వ జాతీయ ఓటర్ల దినోత్స ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకాగా మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ డా. నిమ్మగడ్డ రమేష్ కుమార్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎ.వెంకటేశ్వరరావు, ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎస్ విజయానంద్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ ఏర్పాటైన రోజున ఏటా జనవరి 25 న 2011 నుంచి జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల కీలక భాగస్వామ్యంపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించేందుకు, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నథింగ్ లైక్ ఓటింగ్.. ఐ ఓట్ ఫర్ ష్యూర్.. అనే ఇతివృత్తంతో జరుపుకుంటున్నట్లు వివరించారు. సీఈవో మొదలు క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది విద్యా సంస్థలు, రాజకీయ పార్టీల భాగస్వామ్యం, ఆన్‌లైన్లో తేలిగ్గా దరఖాస్తు చేసుకునే వీలు, సోషల్ మీడియా వేదికల ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.. వీటి ఫలితంగా 2025, జనవరి 6 నాటికి రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య 4.14 కోట్లకు చేరుకోవటం ప్రశంసించారు. గత ఎన్నికల్లో రికార్డు స్థాయిలో 81 శాతం ఓటింగ్ నమోదుకు సమిష్టి కృషి కారణమన్నారు. ఇందులో భాగస్వాములైన ప్రతిఒక్కరినీ అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే చర్యలను అడ్డుకోవడంలో పోలీస్, ఐటీ తదితర శాఖలు చేసిన కృషికి వివిధ గణాంకాలే తార్కాణమన్నారు.

**ఈసీఐ పాత్ర విశిష్టమైనది:** అత్యున్నత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఈసీఐ పాత్ర విశిష్టమైందని సీఎస్ విజయానంద్ అన్నారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలనే ఓటర్ల ఉత్సాహం ఆరోగ్యకర ప్రజాస్వామ్య వ్యవస్థకు కీలకమని, మనం ఓటు వేయడమే కాకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా తోటివారిని ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. ఓటు అనేది కేవలం హక్కు మాత్రమే కాదని.. ఇది ప్రత్యేక సౌకర్యమని.. ఓటు హక్కు శక్తిని చాటిచెప్పే ఉద్దేశంతో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన 18-19 ఏళ్ల యువత ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించేందుకు ఈ ప్రత్యేక కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల పునాదులపై నిర్మితమైన ప్రజాస్వామ్య వ్యవస్థ ఔన్నత్యాన్ని పెంచడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని సీఎస్ విజయానంద్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ డా. నిమ్మగడ్డ రమేష్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశంలో ఉన్న ప్రజాస్వామ్యం ఉన్నతమైనదని అన్నారు. ఓటు విలువ నాకు తెలుసు కాబట్టే నా స్వంత గ్రామంలో ఓటు హక్కు కోసం పోరాటం చేశానని గుర్తు చేశారు. ఓటర్లలో వచ్చిన చైతన్యం ప్రజా విప్లవంగా అభివర్ణించవచ్చన్నారు. ఓటు హక్కు సాధారణ హక్కుగా చూడకూడదని, ఓటు హక్కు ఉత్కృష్టమైనదన్నారు. అలాగే రాజ్యాంగ హక్కుగా కూడా పరిగణించాలన్నారు. మన దేశంలో ఓటు హక్కు వినియోగంలో సాంకేతిక పరిజ్ఞానం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు) ఉపయోగించడంలో మనం ముందు ఉన్నామన్నారు. ప్రతి ఒక్కరిలో జవాబుదారీతనం పెరగాలని ఆకాంక్షించారు.

# కలెక్టర్లు అర్హుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలి - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

**హైదరాబాద్,జనవరి 25 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను రాష్ట్రంలోని ప్రతీ మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అర్హులైన వారందరికీ అందించాలని నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. జాతీయ పర్వదినమైన గణతంత్ర దినోత్సవం నాడు ఈ పథకాలను ప్రారంభిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో సి.ఎస్ శాంతి కుమారి సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సి.ఎం కార్యాలయ కార్యదర్శులు శేషాద్రి, చంద్ర శేఖర్ రెడ్డి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, గృహనిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధ ప్రకాష్ , పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఆ గ్రామంలో ఈ నాలుగు పథకాలను అర్హులైన లబ్దిదారులందరికీ అందించాలని స్పష్టం చేశారు. రేపు, 26 వ తేదీన మధ్యాహ్నం ఒంటి గంటకు ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఈ పథకాల పండుగను ప్రారంభించాలని తెలిపారు. నాలుగు పథకాలకు గాను రేషన్ కార్డులకు సంబంధించి తహసీల్దార్ నేతృత్వంలో ప్రత్యేక టీమ్, ఇందిరమ్మ ఇండ్లకు గాని ఎండీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి, డిప్యూటీ తహసీల్దార్ లేదా రెవెన్యూ ఇన్స్పెక్టర్ టీమ్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఉపాధి హామీ పథకం ఏపీఓ టీమ్ లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవాలని సి.ఎస్ సూచించారు. పథకాల ప్రారంబోత్సవ ఏర్పాట్లు ఈ రోజు సాయంత్రం నుండే మొదలు పెట్టుకోవాలని సూచించారు. ఈ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండగ వాతావరణంలో నిర్వహించాలని, ఈ సభకు లబ్దిదారులందరూ హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ పథకానికి సంబంధించి లబ్ధిదారుల జాబితాను ఈ గ్రామసభలో ప్రముఖంగా ప్రదర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రారంభించే ప్రతీ గ్రామానికి మండల స్పెషల్ అధికారి ఇంఛార్జిగా నియమించాలన్నారు. జిల్లా కలెక్టర్లు అర్హుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు.



# ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది..

- ప్రజాస్వామ్య పరిరక్షణలో యువత పాత్ర కీలకం..
- యువత ఓటు హక్కును నమోదు చేసుకోవాలి..
- జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ, సిపి ఎస్.వి. రాజశేఖర్‌బాబు.

**విజయవాడ,జనవరి 25 (వార్తాప్రభ) :** ప్రజాస్వామ్య పురోగమణానికి ఓటు పునాది వంటిదని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని ప్రజా స్వామ్య పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని యువత తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ, నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖర్‌బాబు కోరారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ పాత ప్రభుత్వ ఆసుపత్రి నుండి ప్రారంభమైన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ, సిపి ఎస్.వి. రాజశేఖర్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు అమ్యులమైనదని ప్రజాస్వామ్య సామాజంలో పౌరుడికి ఉన్న అత్యంత శక్తివంతమైన అహింసా సాదనం ఓటు హక్కు అన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి మన రాజ్యాంగం పౌరులందరికి సమాన ఓటు హక్కును కల్పించిందన్నారు. అర్హత, మతం, కులం, జాతి వంటి వివక్షతలకు తావులేకుండా పొందిన ఓటు హక్కును పవిత్ర హక్కుగా పరిగణించాలన్నారు. ఆరోగ్య కరమైన ప్రజాస్వామ్యం కోసం దేశంలోని యువత అత్యంత చిత్త శుద్ధితో ఓటు హక్కును వినియోగించుకుని ఇతరలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎటువంటి ప్రభావం లేకుండా దేశాన్ని ప్రపంచ దేశాలలో శక్తివంతమైన దేశంగా నిలబెట్టడంలో ఎన్నికల వ్యవస్థ కీలక పాత్ర వహిస్తుందన్నారు. 1950వ సంవత్సరంలో ఏర్పాట్కెన భారత ఎన్నికల సంఘం వ్యవస్థాపక రోజ్కెన జనవరి 25వ తేది జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకోవడం అనందదాయకమన్నారు. పౌరులను చ్కెతన్యవంతులను చేసి ఓటర్లుగా నమోదు చేసే లక్ష్యంతో ఎన్నికల సంఘం ఓటర్ల నమోదు ప్రక్రియను చేపట్టడం జరిగిందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించేందుకు ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత తమ పేరులను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవడం ద్వారా ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో భాగస్వామ్యులు కావాలన్నారు. యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటు హక్కును పొందలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటర్లగా నమోద్కె ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై స్థిరమైన విశ్వాసం కలిగి స్వచ్ఛ న్యాయ-ుమైన శాంతియుత ఎన్నికల గౌరవాన్ని నిలబెట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలన్నారు. ఎన్నికలలో జాతి కుల మతాలకు తావులేకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఓటర్లగా పేర్లను నమోదు చేసేకునేలా ప్రజలలో అవగాహన కల్పించేందుకు యువత కృషి చేయాలని నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖర్‌బాబు కోరారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డివో చ్కెతన్య, ఎన్ఎస్ఎస్ స్టేట్ కో%-%ఆర్డినేటర్ చంద్రమౌళి, జిల్లా కో%-%ఆర్డినేటర్ కె. రమేష్, ప్రోగ్రాం కో%-%ఆర్డినేటర్ బి. యుగ్రంధర్, ఫోర్మం ఫర్ చ్కెల్డ్ రైట్స్ జిల్లా కో%-%ఆర్డినేటర్ అరవ రమేష్ వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్లకార్డు ప్రదర్శించి ర్యాలీలో పాల్గొన్నారు.





# ప్రజల సమస్యల్ని అధికార యంత్రాంగానికి చేరవేసే వారధి 'వార్తాప్రభ'..



**ఎల్బీనగర్,జనవరి 25 (వార్తాప్రభ) :** వాస్తవాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజల సమస్యల్ని అధికార యంత్రాంగానికి చేరవేసే వారధి ' 'వార్తాప్రభ' అని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా అన్నారు. శుక్రవారం కొత్తపేటలోని అయిన ఛాంబర్ లో వార్తాప్రభ క్యాలెండర్ ను ఎమ్మెల్సీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మారుతున్న కాలానికి అనుగుణంగా వినూత్నంగా పత్రిక రూపాంతరం చెందుతూ ప్రజలు, అధికారులకు చేరువ కావడం గొప్పవిషమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ బి.విజయ రంగ,తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ యూనియన్, రాష్ట్ర అధ్యక్షులు విబిరుషి, జై గణేష్ భక్తి సమితి ఫౌండర్ చైర్మన్ జైన్ చారి,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశకు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ పురస్కారం




**విజయవాడ, జనవరి 25 (వార్తాప్రభ) :** ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశకు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు-2024 లభించింది. శనివారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజ యానంద్ చేతులమీదుగా అవార్డు అందు కున్నారు. అత్యంత పారదర్శ కంగా ఓటర్ల జాబితా రూపక ల్పన, అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునే ందుకు నిర్వహించే వినూత్న కార్యక్రమాలు, ఓటర్లను జాగృతం చేయడం తదితర అంశాల్లో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు కలెక్టర్ లక్ష్మీశ ఈ అవార్డును అందుకున్నారు. అవార్డు అందుకున్న లక్ష్మీశను సీఎస్ విజయానంద్‌తో పాటు మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ డా. నిమ్మగడ్డ రమేష్ కుమార్, జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎ.వెంకటేశ్వరరావు, జిల్లా అధికారులు అభినందించారు.

# వేనూతల కాటమరాజు, గంగాభవాని దేవస్థానం అభివృద్ధికి సహకరిస్తా..

● ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు





**మార్కాపురం, జనవరి 25 (వార్తాప్రభ) :** యాదవుల ఆరాధ్య దైవమైనటు వంటి శ్రీ వేణుతుల కాటంరాజు, గంగాభవాని దేవస్థానం అభివృద్ధికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని ఎర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి, మాజీ రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ గూడూరి ఎరిక్షన్ బాబు తెలియజేశారు. శనివారం మార్కాపురం బీసీ భవన్ లో ఎర్రగొండపాలెం నియోజక వర్గం యాదవ సోదరుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సుమారు 700 పైన సంవత్సరాల చరిత్ర కలిగినటువంటి కాటంరాజు ఆలయ అభివృద్ధిలో తాను సంపూర్ణంగా సేవలు అందిస్తానని, కనిగిరి ప్రాంతానికి చెందినటువంటి తాను తన చిన్నతనం నుండి తమ పరిధిలో ఉన్నటువంటి కాటమరాజు ఆలయానికి గ్రామస్తులు అందరితో కలిసి వెళ్లేవాడినని తాను గతంలో ఎంపిపి గా పనిచేసిన కాలంలో అక్కడ ఉన్నటువంటి కాటంరాజు కొండపైకి జెసిబి ద్వారా రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేసుకున్నారు. ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా నియమితులైన తర్వాత తాను అనేకమార్లు పెద్దారవీడు మండలంలోని కాటంరాజు స్వామి గంగమ్మ తల్లి దర్శనం చేసుకున్నానని తన చిన్ననాటి నుండి తాను కాటమరాజు భక్తుడనని ఆయన తెలియజేశారు.. తనకు బి.సి.నేత పి ఎల్ పి యాదవ్ కు ఉన్న చిరకాల స్నేహం వల్ల ఈరోజు బీసీ భవన్ లో మిమ్మల్ని కలుసుకున్నానని, తన నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి ఆలయ అభివృద్ధికి కమిటీ వారు కోరిన విధంగా అంచలవారీగా ఓవర్ హెడ్ ట్యాంకు విత్ పవర్ బోరు, విద్యుత్ స్తంభాల ద్వారా విద్యుత్తు లైట్లు, ట్రాన్స్ఫార్మర్ స్థాయిని పెంచేయడం, గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారం ఉన్నప్పుడు ప్రకటించిన విధంగా బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయడం వంటి పనులన్నిటిని రాష్ట్ర ప్రభుత్వ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు... తాను మొదటి నుండి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల తో పాటు అన్ని వర్గాల యొక్క అభిమానిగా ఉన్నానని వారి అభిమానంతోటే ఈ స్థాయికి చేరుకోగలిగానని ఆయన గుర్తు చేసుకున్నారు... ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని అనేక మండలాల నుంచి వచ్చినటువంటి యాదవ సోదరులందరూ పి ఎల్ పి యాదవ ఆధ్వర్యంలో గజమాలతోనూ దుశ్శా లువలతోనూ ఎరిక్షన్ బాబును ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో కాటమరాజు ఆలయ బాధ్యులైనటువంటి గుమ్మా గంగరాజు, మూడమంచు కొండ గురువయ్య యాదవ్, పాముల పోల్ రాజు యాదవ్, యానా వెంకటేశ్వర్లు యాదవ్, గోసు సుబ్బారావు యాదవ్, గుమ్మ బాలనాగయ్య యాదవ్, గంగుల ఎల్లయ్య యాదవ్, పిన్నిక చక్రపాణి యాదవ్, మెట్ల చెంచయ్య యాదవ్, గుమ్మ ఎల్లయ్య యాదవ్, బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్,నక్కా శ్రీనివాస్ , పాలెం చెంచయ్య నాయి లతోపాటు సుబ్బరామిరెడ్డి మరియు అనేక గ్రామాల పెద్దలు ఈ సన్మాన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి ఎల్ పి యాదవ్ యాదవ్ సామాజిక వర్గం మీద ప్రేమతో కాటంరాజు స్వామి మీద భక్తితో శ్రీ ఎరిక్షన్ బాబు ఎంతో ఉదారమైనటువంటి మనసుతో ఆలయ అభివృద్ధికి పాటుపడతానని హామీ ఇవ్వడాన్ని ఈ సందర్భంగా అభినందించారు.. ఈ సమావేశం నుండే సంబంధిత అధికారులకు ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఫోన్ ద్వారా సంప్రదించి ఆలయ అభివృద్ధికి ఏర్పాట్ల గురించి చర్చించడం జరిగినదని శ్రీ పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు.

# ఠాకూర్ గ్రంధాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవ అవగాహన ప్రతిజ్ఞ



**విజయవాడ, జనవరి 25 (వార్తాప్రభ) :** ఠాగూర్ స్మారక గ్రంథాలయం నందు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని ప్రజలందరికీ కూడా ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలియజేయుటకు అందరికీ కూడా ఓటు హక్కు ఎంతో విలువైనదని తెలియజేయచూ గ్రంథాలయమునకు వచ్చిన విద్యార్థిని విద్యార్థులు అందరితో ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేయు ప్రతిజ్ఞను చేయించడం అయినది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని కే రమాదేవి, సిబ్బంది డి రమేష్ , పి వి వి ఫణి బాబు పాల్గొన్నారు.

# వ్యాసరచన ద్వితీయ స్థానం విజేత



**హనుమాన్ జంక్షన్,జనవరి 25 (వార్తాప్రభ) :** రేమల్లె జడ్పీహెచ్ స్కూల్ విద్యార్థి 9వ తరగతి చెందిన గుంట గాని స్రవంతి నియోజకవర్గస్థాయి వ్యాసరచన విభాగంలో రెండవ స్థానం సాధించిందని ప్రధానోపాధ్యాయులు నన్ను పాముల లూథర్ పాల్ తెలిపారు. నేడు గన్నవరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకల్లో ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ కిషోర్, జిల్లా ఎన్నికల నమోదు అధికారి సయ్యద్ బాబు షేక్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుందని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు దారపు రెడ్డి భాస్కరరావు తెలిపారు. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ సోది మల్ల శ్యాం, గ్రామస్తులు, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

# ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారిగా అవార్డు అందుకున్న కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్




**కాకినాడ,జనవరి 25 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ చేతుల మీదుగా ఆయన ఉత్తమ ఆర్వోగా అవార్డు స్వీకరించారు. జిల్లా కలెక్టర్తో పాటు కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లిబాబు, కాకినాడ అర్బన్ తహశీల్దార్ జితేంద్రలు కూడా జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి అవార్డులను స్వీకరించారు.

# తాడిబొయిన శ్రీ లక్ష్మీ యాదవ్ కు కలెక్టర్ ప్రశంస



**గుంటూరు,జనవరి 25 (వార్తాప్రభ) :** గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, జిల్లా పరిషత్ హై స్కూల్లో10 చదువుతున్న తాడిబోయిన శ్రీలక్ష్మి జాతీయ ఓటర్స్ డే సందర్భంగా జరిగిన పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్ తీసుకోవడం జరిగింది. ఉప్పలపాడు స్కూలు ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించడం జరిగింది. ఢిల్లీలో జరిగిన ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నందుకు మోడీ ప్రవేశపెట్టిన వికసిద్భారత్ ప్రోగ్రాం లో భాగంగా పాల్గొన్నందుకు, బీహార్ అనంతపూర్ లో జరిగిన నేషనల్ ఫుట్ బాల్ గేమ్స్ లో పార్టిసిపేట్ చేసినందుకు శ్రీ లక్ష్మీ ని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించినారు.

# రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

● రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది- ఇది రైతు ప్రభుత్వం

● రూ.7 లక్షలతో కాలువగట్ల అభివృద్ధి పనులు ప్రారంభించిన కూటమి సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం



**రామచంద్రపురం,జనవరి 25 (వార్తాప్రభ) :** కె. గంగవరం, కాజులూరు మండలాల పరిధిలోని ఇంజరం కాలువ గట్లు రూ.7 లక్షలతో ఆధునికరించే పనులను ఎన్డీఏ కూటమి సీనియర్ నాయకులు,రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం శనివారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.శివారు గ్రామాల పొలాలకు నీరు వెళ్లే ఇంజరం కాలువ గట్లు జారిపోయి నీటి ప్రవాహం తగ్గడంతో ఎర్ర పోతవరం,శివల, దంగేరు,పేకేరు, దుగ్గుదూరు,ఉప్పు మిల్లి తదితర గ్రామాల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం(రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ)(ఎస్ డిఎంఎఫ్ )ద్వారా ఈ నిధులు మంజూరు చేసింది. కాలువ గట్లు ఆధునికరించడం ద్వారా రైతులకు సాగునీరు సక్రమంగా అందుతుందని వాసంశెట్టి సత్యం అన్నారు.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందని, రైతుల పక్షపాతిగా కూటమి ప్రభుత్వం తగు చర్యలు చేపడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం వ్యవసాయ,పాడి పరిశ్రమ రంగాలకు అధిక ప్రాము ఖ్యత ఇస్తూ బడ్జెట్లో నిధులు కేటాయించిందన్నారు. రైతు క్షేమంగా ఉంటేనే రాష్ట్రం బాగుంటుందని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందిస్తూ 24 గంటల లోపే రైతు ఖాతాలో సొమ్ము జమ చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ఇరిగేషన్ అధికారులు,నీటి సంఘాల నాయకులు (డీసీలు), రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం..





**పెనుగంచిప్రోలు,జనవరి 25 (వార్తాప్రభ) :** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు గ్రామంలో సీనియర్ ఓటర్లు మాజీ ఎంపిపి వేగినేటి, గోపాల కృష్ణ మూర్తి,ప్రభుత్వ ఉద్యోగుల పింక్షన్ దారుల సంఘం అధ్యక్షులు ముళ్లపాటి, ప్రసాదరావు, సి ఐ టీ యు, యూ నియన్ కార్యదర్శి దార, నాగేశ్వరావు ని,మండల తహసీల్దార్ లక్ష్మి శాంతి,ఎం ఇ ఓ రవీంద్ర నాయక్, ఏవో సిద్ధారెడ్డి, మాజీ జెడ్ పి టీ సి గజ్జి కృష్ణ మూర్తి, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి, సుదీర్ బాబు, ఘనంగా సత్కరించారు,ఈ సందర్భంగా వారు,మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటును నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. మనంవేసే ఓ టు వల్ల సరైన ప్రజాపతినిధి ని ప్రజా సమస్యల పై నిత్యం ప్రజల కోసం పనిచేసే వ్యక్తిని ఓటు వేసి ఎన్నుకోవాలని ఓటు హక్కు ప్రతి ఒక్కరికి బ్రాహ్మ హస్త్రం లాంటి దని ఇది మన రాజ్యాంగం లో పొందుపరసి మహాను భావులు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అన్ని ఆయన రాసిన రాజ్యాంగం లో ఈ ప్రజా సామ్య భారత దేశంలోప్రజలు తో ప్రజాప్రతినిధిని ఎన్నుకో వడం జరగాలి అనే ఉదేశం తో ప్రతి ఒక్కరికి 18 సంవత్సరాలు నిండితే ఓటు హక్కు ఉండాలి అనే నిబంధన మన దేశం లో వుంది అని తెలిపారు,ఈ కార్యక్రమంలో సిటిజన్ ఓటర్లు, పాఠశా ల, ప్రధానోపాధ్యయు రాలు, కె జలజ,రెవిన్యూ వీఆర్వో చై తన్య, సుదశ్రీ, సీనియర్ ఉపాధ్యా యులు ముక్క సత్యనారాయణ, అంగన్వాడీ కార్యకర్తలు, ఓటరు నమోదు అధికారులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి : ఎం ఆర్ ఓ బండ్రెడ్డి మురళీకృష్ణ





**హనుమాన్ జంక్షన్, జనవరి 25 (వార్తాప్రభ) :** ఓటు హక్కు వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు భారత ఎన్నికల సంఘం ప్రతి ఏటా జనవ రి 25 వ తేదీన దేశ వ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించటం జరుగు తుంది. దానిలో భాగంగా శనివారం మండల కేంద్రమైన బాపులపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ లో రెవిన్యూ అధికారులు పర్యవేక్షణలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తాసిల్దార్ బండ్రెడ్డి మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి మూల స్తంభమయిన భారతదేశ పౌరులుగా మరియు ఓటరుగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ ఎం తోట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రచార రాలీ నిర్వహించి మండల సముదాయం సమీపంలో మానవహారం ఏర్పాటు చేశారు. అంతకు ముందు విద్యార్థులతో సహా కార్యక్రమంలో పాల్గొన్న వారితో భారత దేశ పౌరులమయిన మేము ప్రజాస్వామ్యం పై విశ్వాసంతో మన దేశ సాంప్రదాయాలను స్వేచ్ఛాయుత ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని మతం జాతి కులం వర్గం ఎటువంటి వత్తిడులకు ప్రభావితం కాకుండా నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ నిరుపేద ఓటర్లను సన్మానించి వారికి నిత్యావసర సరుకుల కిట్లను అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కంబాల జోగేశ్వర రావు, మండల విద్యా శాఖాధికారి రాం బాల సింగ్, డెప్యూటీ తాశిల్దార్ బన్నా రావూరి అంకాలు , వి ఆర్ ఓ కూరెళ్ల గాబ్రియేల్ , కరిముల్ల, సాగర్, గణేష్ , శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం..



**పెనుగంచిప్రోలు,జనవరి 25 (వార్తాప్రభ) :** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు గ్రామంలో సీనియర్ ఓటర్లు మాజీ ఎంపిపి వేగినేటి, గోపాల కృష్ణ మూర్తి,ప్రభుత్వ ఉద్యోగుల పింక్షన్ దారుల సంఘం అధ్యక్షులు ముళ్లపాటి, ప్రసాదరావు, సి ఐ టీ యు, యూ నియన్ కార్యదర్శి దార, నాగేశ్వరావు ని,మండల తహసీల్దార్ లక్ష్మి శాంతి,ఎం ఇ ఓ రవీంద్ర నాయక్, ఏవో సిద్ధారెడ్డి,మాజీ జెడ్ పి టీ సి గజ్జి కృష్ణ మూర్తి, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి, సుదీర్ బాబు,ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సిటిజన్ ఓటర్లు,పాఠశాల, ప్రధానోపాధ్యయు రాలు, కె జలజ,రెవిన్యూ వీఆర్వో చై తన్య, సుదశ్రీ, సీనియర్ ఉపాధ్యాయులు ముక్క సత్యనారాయణ, అంగన్వాడీ కార్యకర్తలు, ఓటరు నమోదు అధికారులు పాల్గొన్నారు.

# అనులో అత్యంత అరుదైన చికిత్స

● ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి విజయవంతంగా చికిత్స

● అత్యాధునిక టిప్స్ చికిత్స ద్వారా రోగి లివర్ లో స్టెంట్ అమరిక

● పలు తీవ్రమైన ఆరోగ్య సమస్యల నుంచి పూర్తిగా కోలుకున్న పేషెంట్

● వివిధ విభాగాల నిపుణుల సమన్వయంతో అను అద్భుత విజయం

● దాదాపు 40 రోజులు శ్రమించి ప్రాణాన్ని కాపాడిన అను వైద్యులు




**విజయవాడ,జనవరి 25 (వార్తాప్రభ) :** నగరంలోని అను హాస్పిటల్ వైద్యులు అత్యంత అరుదైన చికిత్సను విజయ వంతంగా నిర్వహించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి విజయవంతంగా చికిత్స నిర్వ హించి అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు. పలు తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేషెంట్.. చికిత్సానంతరం చక్కగా కోలుకున్నారు. దాదాపు 40 రోజుల పాటు చికిత్సనందించిన అను వైద్యులు.. పేషెంట్ ప్రాణాలను కాపాడి అద్భుతం చేశా రు. ఈ అత్యంత అరుదైన, అతి క్లిష్టమైన చికిత్సకు సంబంధించిన వివరాలను తెలియజేసేందుకు అను హాస్పిటల్లో శనివారం నాడు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అను హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ జి. రమేష్ మాట్లాడుతూ.. అనేక ఆరోగ్య సమస్యలతో ప్రాణా పాయ స్థితిలో ఉన్న 50 ఏళ్ల వ్యక్తికి తమ హాస్పిటల్ నందు విజయవంతంగా చికిత్స అందించా మన్నారు. గ్యాస్ట్రో ఎంటరాలజీ, ఇంటర్వెన్షనల్ రేడియాలజీ, సర్జరీ, అనస్థీషియా విభాగాల వైద్యులు సమన్వయంతో కృషి చేశారని తెలిపారు. దాదాపు 40 రోజులు చికిత్స అందించి రోగి పూర్తిగా కోలుకునేలా చేసిన అను వైద్య బృందానికి డాక్టర్ జి. రమేష్ అభినందనలు తెలియజేశారు. ఈ విజయం అను కీర్తి కిరీటంలో మరో కలికితురాయిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం, ప్రముఖ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ భవానీశంకర్ మాట్లాడుతూ.. 'లివర్ ఫెయిల్యూర్ తో పొట్టలో నీరు చేరడం, ప్లేట్లెట్స్ పడిపోవడం, హిమోగ్లోబిన్ క్షీణించడం, ఎడమ కాలుకు ఇన్ఫెక్షన్ కావడంతో మోకాలు కింది నుంచి పాదం వరకు పెద్ద గాయంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి అను హాస్పిటల్లోని బహుళ విభాగాల ఆధ్వర్యంలో చికిత్స నిర్వహించాం. టిప్స్ అనే విధానంలో లివర్ లో స్టెంట్ వేసి, లివర్ ఫంక్షనింగ్ మెరుగుపరిచాం. తద్వారా, పొట్టలో నీరు చేరకుండా నియంత్రించాం. కాలికి గ్రాఫ్టింగ్ చేసి గాయాన్ని నయం చేయగలిగాం. హిమోగ్లోబిన్, ప్లేట్లెట్స్ స్థాయిలను మెరుగుపరిచి ప్రాణాపాయం తప్పించగలిగాం. దాదాపు 40 రోజుల చికిత్స ఫలితంగా పేషెంట్ పూర్తిగా కోలుకుని డిశ్చార్జయ్యారు' అని తెలిపారు. వివిధ విభాగాల వైద్య నిపుణులు, అత్యాధునిక సాధనా సంపత్తి ఒకే చోట ఉండటం ద్వారా, ఈ అత్యంత క్లిష్టమైన ఈ చికిత్సను అను హాస్పిటల్స్ నందు విజయవంతంగా నిర్వహించగలిగామని డాక్టర్ భవానీశంకర్ తెలియజేశారు. ఈ సమావేశంలో డాక్టర్ రవిశంకర్, డాక్టర్ సతీష్ చైతన్య, డాక్టర్ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్ జోన్ ఆటల పోటీల్లో రాళ్ళరేవు హై స్కూల్ ప్రభంజనం



**కృత్తివెన్ను,జనవరి 25 (వార్తాప్రభ) :** గత రెండు రోజులుగా పెడన నియోజకవర్గం స్థాయి ఆటల పోటీలు కృత్తివెన్ను మండలం సంగమూడి జడ్పీ హైస్కూల్ నందు నిర్వహించబడుతున్న ఆటల పోటీల్లో రాళ్ళరేవు హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయభేరి మోగించారు సీనియర్ విభాగంలో టెన్ని కాయిట్ ఆటల పోటీలో ప్రథమ స్థానం చెస్ లో ద్వితీయ స్థానం షటిల్ బ్యాడ్మింటన్ లో ద్వితీయ స్థానం సాధించగా జూనియర్ విభాగంలో టెన్నికాయిట్లో ప్రథమస్థానం సాఫ్ట్ బాల్ లో ప్రథమ స్థానం త్రో బాల్ లో ద్వితీయ స్థానం సాధించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి చంద్రమోహన్ మరియు ఎస్ఎంసి చైర్మన్ అరవ మురళీకృష్ణ పాఠశాల సిబ్బంది మరియు గ్రామ పెద్దలు ఆటల పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుపొందిన క్రీడాకారులను మరియు వారికి ఉత్తమ తర్ఫీదునిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు పులిగడ్డ నాగరాజును ప్రత్యేకంగా అభినందించారు

# అంతర కళాశాల క్విజ్, వక్తృత్వం పోటీలలో టి జె పి యస్ విద్యార్థుల ప్రతిభ




**గుంటూరు,జనవరి 25 (వార్తాప్రభ) :** స్థానిక టి జె పి యస్ కళాశాల జాతీయ సేవా పథకం విద్యార్థులు బండ్లమూడి హనుమాయమ్మ మహిళా కళాశాల వారు నిర్వహించిన అంతర కళాశాల వక్తృత్వం లో మొదటి స్థానం మరియు క్విజ్ పోటీలలో తృతీయ స్థానం కైవసం చేసుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ అనితా దేవిగారు పేర్కొన్నారు. పోటీలలో ప్రతిభ కనబరచిన బికామ్ తృతీయ ఆశీర్వాద్ చదువుతున్న కె అంజలి, మేరీ, నందిని ని కళాశాల అధ్యక్షులు పోలిశెట్టి శ్యాం సుందర్ గారు మరియు సెక్రటరీ & కరెస్పాండంట్ కె. వి. బ్రహ్మం, కమిటీ సభ్యులు నాగసుందరం అభినందనలు తెలియచేశారు. సెక్రటరీ మాట్లాడుతూ ఇటువంటి పోటీలలో విద్యార్థులు తరచుగా పాల్గొంటే జెనరల్ నాలెడ్జి, కరెంట్ ఏఫైర్స్ వంటివి అభివృద్ధి చెందుతాయని అదేవిధంగా పోటీ ప్రపంచంలో వివిధ పరీక్షలను ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలు అలవడుతాయని చెప్పారు.కార్యక్రమం లో వాణిజ్య శాస్త్ర విభాగాదిపతి జి. సురేష్ కుమార్, గుంటూరు జాతీయ సేవా పథకం కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ జె వి సుధీర్ కుమార్, ఆర్ జయ శైలజ మరియు లీటరరి ఫైన్ ఆర్ట్స్ కన్వీనర్ డాక్టర్ ఏ అంజనీ కుమార్, వరలక్ష్మి, మణి తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామం లో అలరించిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు




**శేరిలింగంపల్లి,జనవరి 25 (వార్తాప్రభ):** మాదాపూర్ లోని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం అమృత ఆర్ట్స్ అకాడమీ గురువు సాయి గీత శిష్య బృందం కూచిపూడి నృత్య ఆద్యంతం అలరించింది. మూషిక వాహన,తాండవ నృత్యకారి, ఆనంద తాండవం,పలుకే బంగారమాయెనా,అష్టలక్ష్మి స్తోత్రం,శంకర శ్రీగిరి,స్వాగతం కృష్ణ, భామాకలాపం,కృష్ణ శబ్దం, సరస్వతి స్తుతి,అన్నయ్య కీర్తనలు,రామాయణ శబ్దం, భావములోన,నటేశ కౌతం, బృందావన నిలయే,మహాగణపతిమ్ ,జతిస్వరం మొదలైన అంశాలను శ్రీనిధి,నిత్య సంతోషి,కార్తీక,చక్రికా ,రమిత,కీర్తన,వైష్ణవి ,శ్రీజ,హర్షిని,తీక్షణ,రోషిని,శాన్విక,ఈషా,నిత్య సంతోషి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యు(ఐ) ఆధ్వర్యంలో మోహన్ భగవత్‌పై ఫిర్యాదు




**కుత్బుల్లాపూర్ జనవరి 25 (వార్తాప్రభ) :** ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సీఐ మల్లేష్, సూరారం పోలీస్ స్టేషన్ సీఐ భరత్ కుమార్, దుండిగల్ ఎస్ఐ శంకర్ కి ఫిర్యాదు చేశారు. వివాదాస్పద వ్యాఖ్యలు రామ మందిర ప్రతిష్ఠాపన సందర్భంగా మోహన్ భగవత్ చేసిన భారతదేశం నిజమైన స్వాతంత్ర్యం అప్పుడే సాధించింది అనే వ్యాఖ్యలు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను అవమానించడమే కాకుండా, దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని యువజన కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. అలాగే ఆదివాసీలపై దేశ వ్యతిరేకులు అనే వ్యాఖ్యలు మత అసహనాన్ని ప్రోత్సహించేలా ఉన్నాయని వారు తెలిపారు. మోహన్ భగవత్‌పై దేశద్రోహం, విద్వేషాలను ప్రోత్సహించడం, ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యల కింద కేసులు నమోదు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు, ప్రతి పౌరుడు ఐక్యంగా స్పందించాలి దేశ సార్వభౌమత్వం, ప్రజాస్వామ్యం, జాతీయ సమగ్రతను కాపాడేందుకు ఇటువంటి వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నాచారం మౌనిష్ యాదవ్, ఎన్ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి ప్రుధ్వి రాజ్, యువజన కాంగ్రెస్ 129, 128 డివిజన్ వైస్ ప్రెసిడెంట్లు కార్తిక్ , జగన్ ,దుండిగల్ మున్సిపాలిటీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి,రామ్, బాబు యాదవ్, సుధీర్, బాబు ముదిరాజ్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలండర్ ఆవిష్కరణ చేసిన కలెక్టరు జితేష్ వి పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 25 (వార్తాప్రభ)** భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ ఆవరణలో, కలెక్టరు జితేష్ వి పాటిల్ తెలంగాణ రాష్ట్రపద్మశాలి ఉద్యోగుల సంఘం ( టి పి యు ఎస్) క్యాలెండరు 2025 ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు సేవాభావం తో పనిచేస్తూ సమాజ సేవలో పద్మశాలి ఉద్యోగులు ముందుండాలని ఉద్యోగులు ఒకరికొకరు సహకరించుకుని, నిరుపేదల అవసరాలకు సహాయంచేస్తూ వారికి అండగా ఉండేకార్యక్రమాలు చేస్తూ అందరిమన్నలను పొందాలని పిలుపునిచ్చారు. జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఆనంతుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తోటి ఉద్యోగులకు, పేద విద్యార్థులకు, పేద పద్మశాలీలకు కుటుంబాలకు చాలా ఉపయోగకరమైన కార్యక్రమాలు చేస్తున్నాము అని, రాష్ట్ర స్థాయిలో కూడా చాలా మంది దీని ద్వారా లబ్ది పొందుతున్నారన్నారు. ప్రతి సంవత్సరంఉత్తమ విద్యార్థులకు పురస్కారాలు, ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు పొందిన వారిని సత్కరించటం జరుగుతుందని రాష్ట్ర కార్యాలయం మరియు అన్ని జిల్లా కార్యాలయాలలో మ్యారేజ్ బ్యూరోలు నిర్వహిస్తున్నామని. పైన తెలిపిన సేవా కార్యక్రమాలు అన్ని కూడా ఉద్యోగులు సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నాము అని,ఇట్టి రాష్ట్ర పద్మశాలి సంఘానికి స్వంత కార్యాలయ భవనం కూడా హైదరాబాద్ లో కల్గివున్నది తెలియజేస్తూ .ఉద్యోగులు చేస్తున్న కార్యక్రమాలను కలెక్టర్ అభినందించారుఈ కార్యక్రమంలో, జిల్లా ప్రధాన కార్యదర్శి దూలం నట్రాజ్, అసోసియేట్ అధ్యక్షులు గొట్టిముక్కుల మహేందర్ ఆర్గనైజేషన్ కార్యదర్శి పసునూతి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కొండ సర్వేశ్వర రావు, చిప్ప వెంకటరమణ,జాయింట్ సెక్రెటరీలు కొండి పద్మజ, పాసికంటి మాధవి (వరంగల్) లతో పాటు ప్రాథమిక సభ్యులు వేముల రాజేశ్వర్ మరియు ఇతర సంఘం సభ్యులు కుచన మనోహర్, వెంకట రత్నం,పిండిపోలు బుజ్జికన్నయ్య తదీతరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల నిరసన

**వేములవాడ, జనవరి 25 (వార్తాప్రభ)** రాజన్న సిరిసిల్ల జిల్లాలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న నిరసన 12వ రోజుకు చేరుకుంది. నంది కమాన్ చౌరస్తా నుండి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వరకు పాదయాత్ర చేశారు.

# విద్యార్థులే యువ పారిశ్రామికవేత్తలుగా

● ఫ్లాష్ మాబ్ నృత్యాలతో ఆకట్టుకున్న విద్యార్థులు ● సందడిగా సాగిన కార్నివాల్ 2025




**మల్కాజిగిరి : జనవరి 25 (వార్తాప్రభ)** విద్యార్థి దశ నుంచే చిన్నారులు తమ భవితకు బాటలు వేసుకుంటున్నారు. తమ మదిలో మెదిలో ఆలోచనలకు రూపం కల్పిస్తూ వినూత్న ప్రాజెక్టులను రూపొందిస్తున్నారు. అందుకు అనుగుణంగా విదార్థుల తల్లిదండ్రులతో పాటు వారు చదువుకుంటున్న విద్య సంస్థలు సైతం వారిని ప్రోత్సహిస్తున్నాయి. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో కార్నివాల్ 2025 సందడిగా సాగింది. తాము కన్న కలలు నిజం కావాలని ప్రతి ఒక్కరు కోరుకుంటారు. ఆలా భవిష్యత్తులో తాము ఎంచుకో బోయే రంగాల్లో ప్రతిభను బయట పెట్టారు . అద్భుతమైన పాజెక్టులను రూపొందించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జ్యోతినగర్ లోని లిల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు యువ పారిశ్రామికవేత్తలుగా మారారు. శనివారం తాము తయారుచేసిన పలు ప్రాజక్టులను అతిథుల ముందు ప్రదర్శించారు. ఈ సందర్భంగా వేదిక పై కార్నివాల్ 2025 పేరుతో విద్యార్థులు ఫ్లాష్ మాబ్ నృత్యాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంట్రప్రెన్యూర్ ఇండియా జాయింట్ సెక్రటరీ కవితా రాజేష్, మల్కాజిగిరి జోన్ ఏసీపీ చక్రపాణి, ఉమా కొత్తపల్లి, విశ్వనాథ్ , అనురాగ్ రాగినేని, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో పారిశ్రామికవేత్తలుగా తయారయ్యేలా వీరిని ప్రోత్సహించడానికి ఈ కార్నివాల్ నిర్వహించినట్లు లిల్లి మోడల్ స్కూల్, ప్రిన్సిపల్ అజ్రా సయీద్ చెప్పారు. చిన్నతనంనుంచే పిల్లల్లో ఉన్న ప్రతిభను తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు కూడా వారిని ప్రోత్సహించాలని తెలుగు ఉపాధ్యాయుడు శ్రీధర్ కోరారు.

# గబ్బు భరించలేక సత్తానం!!

● వాసనకు తిన్న కూడు పెయ్యికి పడ్తలేదు ● డాంభికాలు మాటల్లో కాదు చేతల్లో చూపాలి ● ట్యాక్సులు కట్టేది ఇబ్బందులు భరించడానికా? ● కనీస సమస్యలు పరిష్కరించని పాలకవర్గం అవసరమా? ● పరిష్కార మార్గం చూపేవరకు పోరాటం నుండి విశ్రమించం ● బిజెపి సీనియర్ నాయకులు కొండపర్తి సంజీవ్ కుమార్




**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 25 (వార్తాప్రభ ప్రతినిధి)** గబ్బు భరించలేక సత్తానం అని తీవ్ర ఆందోళన ఆవేదన వ్యక్తం చేశారు రామగుండం నగరపాలక సంస్థ 32వ డివిజన్ ప్రజలు. వాసనకు తిన్న కూడు పెయ్యికి పడ్తలేదు అని కన్నీరు మున్నీరు అవుతున్నారు మురుగు కాలువ పక్కన నివసిస్తున్న కుటుంబాలు. మురుగు కాలువపై నిర్మించిన గోడ కూలిపోయి మరింత దుర్గంధం వెదజల్లుతూ, దోమల కాటుకు గురి అవుతూ, పందుల సంచారంతో అనారోగ్యం పాలవుతున్నామని, కష్టపడి సంపాదించిన దాంట్లో సగం ఆసుపత్రులకే ఖర్చు అవుతున్నదని ఆగమవుతున్నారు. సమస్యను పలుమార్లు నగరపాలక సంస్థ అధికారులకు తెలియజేసినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని బిజెపి సీనియర్ నాయకులు కొండపర్తి సంజీవ్ కుమార్ ఆరోపిస్తున్నారు. సమస్యను శనివారం నేరుగా సందర్శించి మీడియాతో నాయకులు సంజీవ్ కుమార్ మాట్లాడారు. అధికారులు, ప్రజాప్రతినిధులు డాంభీకాలు మాటల్లో కాదు చేతల్లో చూపాలి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం నగరపాలక సంస్థకు ట్యాక్సులు కట్టేది ఇబ్బందులు భరించడానికా అని ప్రశ్నించారు. కనీస సమస్యలు పరిష్కరించని పాలకవర్గం అవసరమా? అని అన్నారు. పరిష్కార మార్గం చూపేవరకు పోరాటం నుంచి విశ్రమించము అని హెచ్చరించారు

# డైలాగులతో ముగిసిన చివరి కౌన్సిల్ మీట్!!

● పొగడ్తల వర్షం కురిపించిన కార్పొరేటర్లు ● ఏడుపులు, అభినందనలు, చప్పట్లు సమావేశంలో హైలైట్స్ ● ముసి ముసి నవ్వులతో టాటాలు, వీడ్కోలు చెప్పిన మేయర్ ● అందరినీ సన్మానించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్






**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 25 (వార్తాప్రభ ప్రతినిధి)** డైలాగులతో రామగుండం నగరపాలక సంస్థ చివరి కౌన్సిల్ మీట్ ప్రశాంతంగా ముగిసినది. 2020 జనవరిలో ఏర్పడిన పాలకవర్గం గడువు మరో రెండు రోజుల్లో ముగుస్తున్న నేపథ్యంలో శనివారం చిట్ట చివరి సాధారణ సర్వసభ్య సమావేశం మేయర్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హాజరయ్యారు. ఐదు సంవత్సరాలలో జరిగిన సంఘటనలను, సందర్భాలను, కౌన్సిల్ సమావేశ అనుభవాలను ప్రతి కార్పొరేటర్ సభ సాక్షిగా పంచుకున్నారు. సమావేశంలో పొగడ్తల వర్షం కురిపించినారు మెజారిటీ కార్పొరేటర్లు. ఎమ్మెల్యేను ఆకాశానికి ఎత్తారు. ఏడుపులు, అభినందనలు, చప్పట్లు సమావేశంలో హైలైట్స్ అని చెప్పవచ్చు. ఐదు సంవత్సరాలు సహకరించిన కార్పొరేటర్లకు, అధికారులకు కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేస్తూ ముసి ముసి నవ్వులతో టాటాలు, వీడ్కోలు చెప్పినారు మేయర్. చివరి సమావేశం సందర్భంగా ఎమ్మెల్యే కార్పోరేటర్లను అందరిని సన్మానించారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

# బాలికల ఉన్నతి కోసమే జెమ్ ప్రోగ్రాం!!

● సామాజిక, ఆర్థిక ఎదుగుదల లక్ష్యంగా ఎన్టీపిసి విశిష్ట కృషి ● బాలికలు అన్ని రంగాల్లో రాణిస్తూ "రోల్ మోడల్"గా నిలవాలి ● బాలికలను ఎంకరేజ్ చేసే ప్రథమ వరుసలో ఎన్టీపీసీ సిఎస్ఆర్ ● రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టు హెడ్ ఆఫీసర్ చందన్ కుమార్ సమంత





**పెద్దపల్లి/ ఎన్టీపీసీ: జనవరి 25 (వార్తాప్రభ ప్రతినిధి)** బాలికల ఉన్నతి కోసం జెమ్ ప్రోగ్రాం ప్రతి ఏటా నిర్వహిస్తున్నామని అన్నారు రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టు హెడ్ ఆఫీసర్ చందన్ కుమార్ సమంత. ఈ మేరకు శనివారం ఎన్టిపిసి కాకతీయ ఫంక్షన్ హాల్లో జెమ్ 2024 కార్యక్రమ ముగింపు వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి ఆఫీసర్ సమంత ప్రసంగించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి, ఆలోచింపజేశాయి. బాలికల సామాజిక, ఆర్థిక ఎదుగుదల కోసం ఎన్టిపిసి సామాజిక దృక్పథంతో విశిష్ట కృషి చేస్తున్నది అని తెలిపారు సమంత. నేటి ఆధునిక ప్రపంచంలో బాలికలు అన్ని రంగాల్లో రాణిస్తూ "రోల్ మోడల్"గా నిలవాలి అని సూచించారు. బాలికల కలలకు ప్రోత్సాహాన్ని అందిస్తూ, అత్యుత్తమ శిక్షణ అవకాశాన్ని కలుగజేస్తూ, తద్వారా వారి నైపుణ్యాన్ని మెరుగుపరచడమే ఎన్టీపీసీ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ గర్ల్ ఎంపవర్మెంట్ కార్యక్రమము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంఎస్ అధ్యక్షురాలు రాఖీ సమంత, వైస్ ప్రెసిడెంట్ జ్యోతి సనా, డిఎంఎస్ సభ్యులు, అధిక సంఖ్యలో బాలికలు, వారి తల్లిదండ్రులు, ఎన్టిపిసి ఉద్యోగులు పాల్గొన్నారు.

# జై గణేష్ భక్తి సమితి క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ.



**ఎల్బీనగర్/ వార్తప్రభ (జనవరి 25):** జై గణేష్ భక్తి సమితి ఆధ్వర్యంలో న్యూ ఇయర్ క్యాలెండర్ ను ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా వారి నివాసంలో లాంచనంగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ...మట్టి విగ్రహాల వినియోగం,ప్లాస్టిక్,అధిక శబ్దమాల నివారణ ద్వారా చెరువులు, నదులను రక్షించేందుకు అవగాహన కల్పిస్తోంది. గత 10 ఏళ్లుగా ఈ సంస్థకు మార్గనిర్దేశకాలు ఇస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ బి. విజయరంగ, తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు విభి రుషీ, సమితి ఫౌండర్ చైర్మన్ జైన్ చారి,నగేష్ పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిని కలిసిన ఎమ్మెల్యే



**అదిలాబాద్ జనవరి 25 (వార్తాప్రభ)** శనివారం రోజు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిను,తెలంగాణ బీజేపీ పార్టీ సంఘటన మంత్రి చంద్రశేఖర్ లను ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ శనివారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారితో పార్టీ నిర్మాణం రాష్ట్ర రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చించారు. జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరారు. ఎమ్మెల్యే వెంట బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అశోక్ ముస్తాపురే ఉన్నారు.

# ప్రజలకు ఆహ్లాదం పంచే విధంగా చెరువుల సుందరీకరణ.

## -ఎమ్మెల్యే అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,జనవరి 25 (వార్తాప్రభ):** హైదర్ నగర్ నగర్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ అంబిర్ చెరువు సుందరికరణ పనులను పీఏసీ చైర్మన్ ఆరెక పూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాందీ మాట్లాడుతూ అంబిర్ చెరువు సుందరికరణ, సంరక్షణ,అభివృద్ధి పనులు తుది దశలో ఉన్నవి అని,అంబిర్ చెరువు సుందరికరణ, సంరక్షణ,అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుంది అని, చెరువు చుట్టుపక్కల ప్రజల విజ్ఞప్తి మేరకు గుర్రపు డెక్క ద్వారా తొలగింపు కార్యక్రమం చేపట్టడం జరిగినది అని,గుర్రపు డెక్క తొలగింపు పనులలో వేగం పెంచాలని,త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడలని,గుర్రపు డెక్క తొలగింపు ద్వారా దోమల బెడద తగ్గునని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా చెరువు సుందరికరణ లో భాగంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ,మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ (యు జీ డి) నిర్మాణం మరియు అలుగు మరమ్మత్తులు,చెరువు కట్ట బలోపేతం ,పునరుద్దరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతామని పీఏసీ చైర్మన్ గాంధీ పేర్కొన్నారు. చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సిగ్ (కంచె) నిర్మాణం మరియు చెరువు యొక్క అలుగు నిర్మాణము మరియు చెరువు సుందరికరణ పనులు చేపడుతున్నామని,చెరువు సుందరికరణ మరియు అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అధికారులకు తెలియచేశారు అదేవిధంగా తను ప్రణాళిక తో పనులు చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. అదేవిధంగా చెరువులను సంరక్షించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా అంబిర్ చెరువును సుందరవనం గా,శోభితవర్ణం గా తీర్చిదిద్దుతామని ,అదేవిదంగా చెరువు ల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువు ల ను సంరక్షిస్తామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. చెరువు ల వాకింగ్ ట్రాక్ నిర్మాణం గూర్చి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. త్వరిత గతిన వాకింగ్ ట్రాక్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చెరువు అపరిశుభ్రం వలన పేరుకుపోయిన గుర్రపు డెక్క వలన దోమల పెరగడం వలన స్థానికులకు ఏర్పడుతున్న ఇబ్బందులను,అనారోగ్యాలకు గురవడం స్థానికులు పలుమార్లు ఎమ్మెల్యే కి పిర్యాదు చేయడం వలన దీనికి స్పందించిన ఎమ్మెల్యే స్థానికులు పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి చెరువును దత్తత తీసుకొని సొంత నిధులతో చెరువును శుభ్రపరిచి సుందరీకరణ చేసిన సంగతి విదితమే. అదేవిధంగా ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని చెప్పడం జరిగినది,తామర పువ్వులను పెంచి కలుషితం కాకుండా చెరువును సుందరీకరిస్తామని ఎమ్మెల్యే గాంధీ చెప్పటం జరిగినది. చెరువులను సుందరీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని,చెరువులు కలుషితం కాకుండా మరియు కబ్జాలకు గురికాకుండా చెరువులను పూర్తి స్థాయి లోసంరక్షిస్తామని. చెరువు చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేసి,ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని, అలాగే నియోజకవర్గం లోని అన్ని చెరువులను పూర్తి స్థాయిలో సుందరీకరిస్తామని ఎమ్మెల్యే గాంధీ చెప్పటం జరిగినది చెరువుల పరిరక్షణకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గాంధీ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## విశాఖ.. విజయవాడలకు కాలుష్య మచ్చ

ఆంధ్రోళ్లకు బ్యాడ్ న్యూస్. తాజాగా విడుదలైన సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనరజీ అండ్ క్లీన్ ఎయిర్ (సీఆర్ఈఏ) నివేదిక విడుదలైంది. ఇందులోని గణాంకాల ప్రకారం గత సెప్టెంబరులో దేశంలోనే అతయంత కలుషిత నగరాల జాబితాలో విశాఖపట్నం.. విజయవాడలు నిలిచాయి. ఇప్పటివరకు కాలుష్యం మహానగరాలకు మాత్రమే ఉంటుందని.. ఇందులో ఢిల్లీ.. హైదరాబాద్.. బెంగళూరు.. ముంబయి నగరాల్ని వేధిస్తూ ఉంటుందన్న విషయం తెలిసిందే. ఈ విషతుల్య గాలి కారణంగా ఏడు శాతం అకాల మరణాలకు కలుషిత గాలి కూడా కారణంగా చెబుతుంటారు. ఈ జాడ్యం ఇప్పుడు చిన్న నగరాలకు పాకటం ఆందోళనకు గురిచేసే అంశం. ఏపీలోని రెండు చిన్న నగరాలైన విశాఖపట్నం.. విజయవాడలలో వాయు కాలుష్య తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు పేర్కొంటున్నారు. గత ఏడాది సెప్టెంబరులో దేశంలోనే అత్యంత కలుషిత నగరాల జాబితాలో ఈ రెండు నగరాలు చేరటం.. అందులో విశాఖపట్నం ఆరు రోజులు నిలిస్తే.. విజయవాడ మూడు రోజులు నిలవటం గమనార్హం. అంతేకాదు ఏపీలోని 26 నగరాలు.. పట్టణాల విషయానికి వస్తే ముప్పై రోజుల వ్యవధిలో టాప్ 67 లో కనీసం ఐదుసార్లు ఉండటం గమనార్హం. జాతీయ వాయు నాణ్యత ప్రమాణాల్ని అందుకోవటంలో ఏపీలోని పదమూడు పట్టణాలు విఫలమైనట్లుగా జాతీయ కాలుష్య మండలి చెబుతోంది. ఈ జాబితాలో విశాఖపట్నం.. విజయవాడలతో పాటు గుంటూరు.. కర్నూలు.. నెల్లూరు.. అనంతపురం.. చిత్తూరు.. ఏలూరు.. కడప.. ఒంగోలు.. రాజమహేంద్రవరం.. విజయనగరం.. శ్రీకాకుళం ఉన్నట్లుగా పేర్కొన్నారు. దేశీయంగా 2026 నాటికి 131 నగరాలు/పట్టణాల్లో సూక్ష్మ ధూళికణాల సాంద్రతను 40 శాతం తగ్గించాలన్న లక్ష్యంతో కేంద్రం జాతీయ వాయుశుద్ధి కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ క్రమంలో.. పురోగతి లేకపోగా.. ఏపీలోని రాష్ట్రాలు.. పట్టణాల్లో పరిస్థితి మరింత దిగజారటంపై ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల ప్రకారం ఘనపు మీటరు గాలిలో అతి సూక్ష్మ ధూళికణాల సాంద్రత 5 మైక్రో గ్రాములు మించకూడదు. కానీ.. రాష్ట్రంలో 30-45 మైక్రోగ్రాముల మధ్య ఉండటం చూస్తే.. పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతుంది. అంటే.. నిర్ణీత ప్రమాణం కంటే ఆరు నుంచి తొమ్మిది రెట్లు ఎక్కువగా ఉంది.నాసిరకం గాలిని పీల్చటం వల్ల రాష్ట్రంలో కాలుష్య ప్రభావిత ప్రాంతాల్లోని ప్రతి మనిషిపై రోజుకు సగటున రెండు సిగిరెట్లు తాగితే ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయో.. అలాంటి పరిస్థితి ప్రస్తుతం ఉందని చెబుతున్నారు. అంతేకాదు.. సూక్ష్మ ధూళి కణాల సాంద్రత 15 మైక్రోగ్రాములు మించకూడదు. కానీ.. రాష్ట్రంలో ఇది నాలుగైదు రెట్లు ఎక్కువగా ఉండటం గమనార్హం. 2019 -20లో విశాఖపట్నంలో పీఎం2.5 వార్షిక సగటు 97 మైక్రోగ్రాములు ఉండగా.. 2023-24లో ఇది కాస్తా 120 మైక్రో గ్రాములకు చేరింది. అదే సమయంలో విజయవాలో 57 నుంచి 61 గ్రాములకు చేరింది. దీంతో జనాభాలో సగం కంటే ఎక్కువ మంది ప్రత్యక్షంగా వాయుకాలుష్యం బారిన పడుతన్నారు. దీని కారణంగా శ్వాసకోశ సమస్యలు అంతకంతకూ ఎక్కువ అవుతున్నాయి. సో.. ఏపీ ప్రజలు పారాహుషార్.

## చిత్తలూరు పాఠశాలను ఆకస్మిక తనిఖీ

**ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించిన... తహశీల్దారు బి.మురళి**





**చేజర్ల జనవరి 25 (వార్తాప్రభ)** మండలంలోని చిత్తలూరు ప్రాథమిక పాఠశాలను మండల తహశీల్దారు బి.మురళి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సంధర్భంగా ప్రాథమిక పాఠశాల రికార్డులను పరిశీలించారు.మధ్యాహ్న భోజన పనితీరును అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల తో కాసేపు ముచ్చటించి ఉపాధ్యాయులు విద్యార్థులకు సరైన విధంగా పాఠాలు నేర్పుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు సరైన సమయంలో విద్యార్థులకు విద్యను అందించి విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించాలని ఉపాధ్యాయులను హెచ్చరించారు.విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని సూచించారు.

## పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి ప్రజల హర్షం



**చేజర్ల జనవరి 25 (వారాప్రభ)** మండలంలోని గొల్లపల్లి గ్రామ పంచాయతీలో పంచాయతీ మోటార్ల దగ్గర పారిశుధ్య లోపం ఉండటంతో కాలనీ వాసుల ద్వారా సమాచారం తెలుసుకున్న సంబంధిత అధికారులు మరియు గ్రామ నాయకులు శనివారం పంచాయతీ మోటార్ల దగ్గర పేరుకుపోయిన చెత్త చెదారం తీసివేయించడం జరిగినది.అలాగే తూర్పు ఎస్సీ కాలనీ మరియు ఎస్టీ కాలనీలో గత కొంత కాలంగా వీధి విద్యుత్ దీపాలు వెలగక పోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందుల పడటంతో రెండు కాలనీల్లో కొత్త వీధి లైట్లు వేయడం జరిగినది.పారిశుధ్యం పై మరియు విద్యుత్ దీపాలపై పంచాయతీ మోటార్లపై ప్రత్యేక దృష్టి పెట్టినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర ప్రభుత్వం బెస్ట్ ఫర్ఫార్మెన్స్ అవార్డు వరించిన 149 సచివాలయం సంక్షేమ కార్యదర్శి తూమాటి డేవిడ్ జాన్సన్

- విజయవాడలో ప్రభుత్వ అధికారులను మెప్పించిన ఒకే ఒక్కడు తూమాటి డేవిడ్ జాన్సన్
- నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా అవార్డు అందుకొన్న అవార్డు గ్రహీత తూమాటి డేవిడ్ జాన్సన్

**విజయవాడ పశ్చిమ జనవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విధినిర్వహణలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పనిచేసిన వారు ఏ రంగంలో ఉన్నాగానీ వారి కష్టానికి మంచి గుర్తింపు, ఫలితం ఉంటుందని విజయవాడ నగరంలోని పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 149 వ,సచివాలయం వార్డు అభివృద్ధి, సంక్షేమ కార్యదర్శి తూమాటి డేవిడ్ జాన్సన్ రుజువు చేశారు. ఆయన పనితనాన్ని మెచ్చిన రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సమక్షంలో శనివారంతుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ ఓటర్స్ డే కార్యక్రమంలో డేవిడ్ జాన్సన్ బెస్ట్ ఫెర్ఫార్మెన్స్ అవార్డుని అందుకున్నారు. ఆరేళ్ళ క్రితం సచివాలయం సంక్షేమ కార్యదర్శిగా భాద్యతలు చేపట్టిన డేవిడ్ జాన్సన్ అప్పటినుంచి నేటి వరకూ విధినిర్వహణలో ఏనాడూ ఎలాంటి అలసత్వం ప్రదర్శించలేదని అధికారులు గ్రహించారు. 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బూత్ లెవిల్ ఆఫీసర్ గా హెూమ్ ఓటింగ్, ఈ వి ఎమ్ డిస్ట్రిబ్యూషన్,ఓట్ల లెక్కింపు, తదితర అంశాలపై తనకు అప్పగించిన భాద్యతలు సంపూర్ణ అవగాహనతో ఈ అవార్డు గ్రహీత నిర్వహించి ఎన్నికల కమిషన్ లక్ష్యం నెరవేర్చడంలో నగరంలో సుమారు 500 పోలింగ్ బూత్లుండగా పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 250 బూత్ ల్లో సమర్థవంతంగా సఫలీకృతం చేయడంలో అంకిత భావంతో పాటుపడిన డేవిడ్ జాన్సన్ ఈ అవార్డు అందుకొన్నందుకు ఆయన సహచరులు అవార్డు గ్రహీతకి శుభాకాంక్షలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఇదిలావుండగా ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడ నుండి తూమాటి డేవిడ్ జాన్సన్ ఒక్కడికే ఈ అవార్డు లభించింది రూరల్ ప్రాంతాల్లో నందిగామ కి చెందిన పుల్లయ్య కూడా ఈ అవార్డు అందుకున్నారు.




## ఓటు హక్కు పై అవగాహన అందరికీ కల్పించాలి

- విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయల భాగ్యలక్ష్మి





**విజయవాడ పశ్చిమ జనవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఓటు హక్కు పై అవగాహన అందరికీ కల్పించాలని, జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద మేయర్ రాయన భాగ్యలక్ష్మి కార్పొరేషన్ సిబ్బందితో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఓటు వేయడం అందరి బాధ్యతని, 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులందరూ యువ ఓటర్లుగా వారి పేర్లను నమోదు చేయించుకోవాలని, ఓటర్ల నమోదు ప్రక్రియ గురించి ప్రతి ఒక్కరికి తెలియటం ఎంతో ముఖ్యమైనదని, వీటి గురించి అవగాహన కల్పించడమే కాకుండా ఓటు ప్రాముఖ్యతను వాళ్ళకి తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్ బి.సత్యనారాయణ, సూపరింటెంటింగ్ ఇంజనీర్ వర్క్స్ పి సత్యనారాయణ, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, మేనేజర్ ఏ యూ బి శర్మ కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పలస్వామి క్వారీలో 18.5 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

- కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన 44వ డివిజన్ కార్పొరేటర్ రత్నకుమారి



**విజయవాడ పశ్చిమ జనవరి 25:(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని స్థానిక 44వ డివిజన్ లోని అప్పలస్వామి క్వారీలో 18.5 లక్షల రూపాయల వ్యయంతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను 44 డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి శనివారం కొబ్బరికాయ కొట్టి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రత్నకుమారి మాట్లాడుతూ అప్పలస్వామి క్వారీ ప్రాంతంలో గతంలో ఉన్న మంచినీటి సమస్యను పరిష్కరించామని చెప్పారు. అలాగే ఇప్పుడు రోడ్లు, డ్రైన్లు వంటి మౌలిక వస్తువులను మరింత మెరుగుపరిచేందుకు శ్రీకారం చుట్టామని వివరించారు. విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వై సుజనా చౌదరి,విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ చిన్ని మార్గదర్శకత్వంలో 44 డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆమె చెప్పారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. తెలుగుదేశం నాయకులు మైలవరపు దుర్గారావు మాట్లాడుతూ శాసనసభ్యులు సుజనా చౌదరి, పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ ఆధ్వర్యంలో విజయవాడ నగరాభివృద్ధి శరవేగంగా జరుగుతోందని చెప్పారు. 44వ డివిజన్లో అభివృద్ధి పనులను, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఆయన వివరించారు .ఈ కార్యక్రమంలో ఏ ఈ రామకృష్ణ, సెక్రెటరీ హర్షిత కాంట్రాక్టర్ పద్మనాభ, నాయకులు గల్లా భగవాన్ దాస్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించిన ఇన్ చార్జ్ అడ్మిన్ డిసిపి కృష్ణ మూర్తి నాయుడు



**విజయవాడ పశ్చిమ జనవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా 18 సంవత్సరాల నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య వ్యవస్థ పై స్థిరమైన విశ్వాసం కలిగి స్వచ్ఛ న్యాయమైన శాంతియుత ఎన్నికల గౌరవాన్ని నిలబెట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు ఇన్ ఛార్జ్ అడ్మిన్ డి. సి. పి కృష్ణమూర్తి నాయుడు పోలీస్ కమిషనర్ కార్యాలయం లో సిపిఓ, సి సి ఆర్ బి , ఎస్బి అధికారులు మరియు సిబ్బందితో శనివారం సమావేశమై ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు యొక్క ఆవశ్యకత తెలుపుతూ ప్రతిజ్ఞ చేయించారు.ప్రతిజ్ఞ భారతదేశ పౌరులమయిన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామనీ, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు చేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నామనిపించారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ అడ్మిన్ డి. సి. పి. కృష్ణమూర్తి నాయుడు , ఎస్. బి. ఏ.సి.పి. ఎస్. కిరణ్ కుమార్, సి. సి. ఆర్. బి. ఎ. సి. పి వెంకటేశ్వరరావు , ఇన్స్పెక్టర్లు, సి. పి. ఓ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి దేవస్థానానికి దారపనేని సౌజన్యంతో 200 బస్తాలు సిమెంటు విరాళం ఇచ్చిన బోయిళ్ళ



**కనిగిరి జనవరి 25 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని నక్కలగండి ప్రాజెక్టు దగ్గర నిర్మిస్తున్న గంగమ్మ తల్లి దేవస్థానానికి కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ సౌజన్యంతో సిఎస్ పురం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయిళ్ళ నారాయణరెడ్డి దేవస్థానానికి 200 బస్తాలు సిమెంటును విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా దేవస్థానం నిర్వాహకులు మానం వెంగళరావు బోయిళ్ళ నారాయణరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు చెనికల చిన మాల కొండయ్య(బొజ్జయ్య), దారపనేని రాజేంద్రప్రసాద్, నరసింహనాయుడు, మానం వెంగళరావు పాల్గొన్నారు.

## యువత ఓటు హక్కుపై అవగాహన పెంచుకోవాలి




**చేజర్ల జనవరి 25 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన చేజర్ల ప్రాథమిక పాఠశాలలో స్థానిక తహశీల్దారు బి.మురళి అధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సంధర్భంగా విద్యార్థులతో ముచ్చటించారు. అలాగే విద్యార్థులకు ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ అవగాహన కల్పించారు.విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఈ సంధర్భంగా చేజర్ల తహశీల్దారు మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు.ముఖ్యంగా యువత ఓటు విలువ తెలుసుకుని అవగాహన పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వి శ్రాంత బ్యాంకు అధికారికి రూ.78.33 లక్షల టోకరా

**పెనమలూరు జనవరి 25 (వార్త ప్రభ ప్రతినిధి )** సైబర్ నేరగాళ్లవలకు అపార అనుభవం ఉన్న బ్యాంకు అధికా రులు, ఉద్యోగులు కూడా చిక్కుతున్నారు. షేర్ మార్కెట్లో పెట్టుబడులు పెడితే మంచి లాభాలు వస్తాయంటూ నమ్మించి తాజాగా తాడిగడపకు చెందిన ఓ విశ్రాంత బ్యాంకు అధికారి నుంచి రూ.78.33లక్షలు లాగేశారు. మోసపోయిన ఆయన పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. తల్లం ఉమామహేశ్వరగుప్తా తాడిగడప పద్మజానగర్ నివాసి. ఆయన ఓ బ్యాంకులో ఉన్నతస్థాయి అధికారిగా పనిచేసి విశ్రాంత జీవనం గడుపుతున్నారు. షేర్ మార్కెట్ పై అనుభవం ఉంది. గత సెప్టెంబర్లో ఎస్ సెక్యూరిటీస్ కు సంబంధించిన పి 302 వైఎస్ఐఎల్ అఫిషియల్ ఎక్చేంజి కమ్యూనిటీ అన్న పేరుపై ఉన్న వాట్సాప్ గ్రూప్లో ఆయన ప్రమేయం లేకుండానే కొందరు చేర్చారు. ఈ గ్రూప్ ఎస్ బ్యాంకుకు సంబంధించినదంటూ సెబి మంజూరు చేసినట్లుగా ఉన్న ఓ సర్టిఫికెట్ కాపీని కూడా ఈ గ్రూప్ పోస్ట్ చేశారు. పెట్టుబడి పెడితే మంచి లాభాలు వస్తాయంటూ గ్రూప్ నిర్వాహకులు నమ్మించడంతో ఉమామహేశ్వరగుప్తా గత సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 10 వరకూ తొమ్మిది సార్లు సూచించిన ఖాతాలకు రూ.78.33 లక్షలు పంపారు. ఇటీవల రూ.86 లక్షల లాభం వచ్చిందంటూ చూపారు. లాభంలో రూ.20లక్షలు ఇవ్వాలని అడగ్గా వారి నుంచి సమాధానం లేకపోవడంతో తాను మోస పోయినట్లు ఉమామహేశ్వరగుప్తా గుర్తించారు. తనకు పంపిన సర్టిఫికెట్ కాపీ కూడా నకిలీదని గ్రహించారు.

## సామాన్య ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలి

**ప్రముఖ లాపరోస్కోపిక్ సర్జన్ సుధాకర్ - డాక్టర్ మోహన రావు మెమోరియల్ ట్రస్ట్ రజతోత్సవం సందర్భంగా ప్రత్యేక శిబిరం**




**ఇబ్రహీంపట్నం, జనవరి 25(వార్తా ప్రభ ప్రతినిధి):-** కొండపల్లి పట్టణంలోని డాక్టర్ మోహన రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ రజతోత్సవం సందర్భంగా హాస్పిటల్ ఆవరణలో శనివారం ఉచిత వైద్య పరీక్షల శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ లాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ సూరపనేని సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ మామిడి మోహన రావు స్ఫూర్తితో ఆయన కుమారుడు డాక్టర్ మామిడి సీతారామారావు 25 సంవత్సరాల నుంచి కొండపల్లి పరిసర ప్రాంత ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలందించడం అభినందనీయమన్నారు. డాక్టర్ మామిడి సీతారామారావు మాట్లాడుతూ 2000 సంవత్సరం నుంచి గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ మామిడి రత్నమోహన రావు మాట్లాడుతూ గత ఐదేళ్ల నుంచి డాక్టర్ మోహన రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ లో ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సలు చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా కాంప్లెక్స్ ట్రామా, విరిగిన ఎముకలు అతికించడం, మోకాలు మార్పిడి శస్త్రచికిత్స, ఆర్థోస్కోపిక్ సర్జరీ (కీ హెూల్స్ సర్జరీ)లు చేస్తున్నట్లు వివరించారు. శిబిరంలో సుమారు 250 మందికి బోన్ డెన్సిటోమెట్రీ - ఎముకల్లో సాంద్రత, షుగర్, సీరమ్ క్రియా టిన్, కొలెస్ట్రాల్, ఈసీజీ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది సేవలందించారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



**ఇబ్రహీంపట్నం,జనవరి 25 (వార్తా ప్రభ ప్రతినిధి):-** గుంటుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ భూక్యా కవిత అధ్యక్షతన శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. సీనియర్ ఓటర్లను దుశ్శాలువాలు, బొకేలతో సత్కరించారు. ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఓటు హక్కు ప్రాధాన్యతను తెలుసుకుని వినియోగించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు శక్తివంతమైనది ఓటు హక్కు అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి.మునేశ్వరరావు, ఎలక్షన్స్ సూపర్ వైజర్లు, బూత్ లెవెల్ ఆఫీసర్స్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఉత్తమ ప్రభుత్వ ఏర్పాటుకు ఓటు ప్రజల ఆయుధం -కే బి ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ జి కృష్ణవేణి

**విజయవాడ పశ్చిమ, జనవరి 25: (వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజాస్వామ్య దేశంలో ఉత్తమ ప్రభుత్వాన్ని ఏర్పడాలంటే ప్రజలు తమ ఆయుధమైన ఓటుహక్కును తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని కె.బి.ఎన్.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి అన్నారు. కళాశాల ఎన్ ఎస్ ఎస్, ప్రజ్ఞ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో కేబిఎన్ కళాశాలలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగించుకోవడంలో చదువుకున్నవారు కూడా అలసత్వం వహించడం అనేక దుష్ప్రభావాలకు దారితీస్తుందన్నారు. ఓటు వేయడం భారంగా కాకుండా బాధ్యతగా గుర్తించాలన్నారు. హిందూ హై స్కూల్స్ కమిటీ పరిపాలనాధికారి డాక్టర్



వి.నారాయణరావు మాట్లాడుతూ ఓటు వేయటంలో నిర్లక్ష్యం వహించడం లేదా ఓటును సద్వినియోగం చేసుకోకపోవడం వల్ల కలిగే నష్టాలకు ప్రజలే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం కోసం ఓటు హక్కును తప్పనిసరిగా ఉపయోగించుకోవాలన్నారు. ఎన్ ఎస్ ఎస్ విభాగం సమన్వయకర్త ఎన్. సాంబశివరావు, ప్రజ్ఞ క్లబ్ సమన్వయకర్త వై. నాగరాజు ఓటుహక్కుపై ప్రమాణం చేయించారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ ను ఘనంగా సత్కరించారు. 'ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యత' అంశంపై నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల విజేతలకు అతిథులు బహుమతులు అందించారు.

## పేదల అభ్యున్నతికి శ్రమించిన మోహనరావు

**- జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు కామేశ్వరరావు**



**ఇబ్రహీంపట్నం, జనవరి 25 (వార్తా ప్రభ ప్రతినిధి):-** పేద ప్రజల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన వ్యక్తి డాక్టర్ ఎం.వి.మోహనరావు అని జనవిజ్ఞాన వేదిక ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు పి.కామేశ్వరరావు అన్నారు. కొండపల్లి మాజీ సర్పంచ్ డాక్టర్ మామిడి వెంకట మోహనరావు 51వ వర్ధంతిని కొండపల్లి మోహన రావు నగర్ లో శనివారం నిర్వహించారు. ఆయన విగ్రహానికి కుటుంబ సభ్యులు, సీపీఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కామేశ్వరరావు మాట్లాడుతూ కొండపల్లి సీపీఎం సర్పంచ్ గా, మైలవరం సమితి ఉపాధ్యక్షుడిగా, ప్రజా డాక్టర్ గా ఈ ప్రాంత ప్రజలకు ఎనలేని సేవలందించారన్నారు. ఎన్టీటీపీఎస్ ఏర్పాటుకు ఆయన బీజం వేశారన్నారు. కార్యక్రమంలో మోహన రావు కుమారుడు డాక్టర్ ఎం.సీతారామారావు, మనవడు డాక్టర్ ఎం.రత్నమోహన్, సీపీఎం నాయకులు ఇ.కొండలరావు, పీఎన్ఎం శ్రీను, శ్రీధర్, మోహనరావు నగర్ ప్రజలు పాల్గొన్నారు.

## కలువాయిలో జాతీయ ఓటర్ల దినోత్సవం




**కలువాయి జనవరి 25 (వార్తాప్రభ)** 18 సంవత్సరాలు నుండి ప్రతి ఒక్కరు ఓటును నమోదు చేసుకోవాలని తహసీల్దార్ శ్యామ్ సుందరరాజు పేర్కొన్నారు.శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ఓటు విలువపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేశారు.అనంతరం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాటశాల నందు సీనియర్ సిటిజన్స్ ను శాలువాలతో సన్మానించారు. విద్యార్థులకు వ్యాసరచన డ్రాయింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ద్వితీయ ఎంఈఓ శేషగిరిరావు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నేరావుపేటలో సిమెంట్ రోడ్ల పనులు ప్రారంభం



**రెడ్డిగూడెం జనవరి 25 (వార్తాప్రభ)** రెడ్డిగూడెం మండలం అన్నెరావుపేట గ్రామంలో సిమెంట్ రోడ్డు పనులు ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సహకారం అమూల్యం అని నాగేశ్వరరెడ్డి గ్రామ సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామ ప్రజలు మరియు టీడీపీ నాయకులు శాసనసభ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో సదుపాయాలను మెరుగుపరచడానికి ఈ రోడ్ల నిర్మాణం ఒక కీలకమైన అడుగు అనినాగేశ్వరరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజల హర్షాతిరేకాల మధ్య జరిగింది.ఈ కార్యక్రమం లో అన్నెరావుపేట గ్రామ సర్పంచ్ మరియు కొందరు నాయకులు పాల్గొన్నారు.

## "సూపర్ సిక్స్ పథకాలు ఎక్కడ"

**పుట్టపర్తి: జనవరి 25 (వార్తాప్రభ)**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 7నెలల కాలమైన ఇచ్చిన హామీలు నేరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని శనివారం పుట్టపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి విమర్శించారు. కూటమి నాయకులు మళ్ళీ అధికారం రాదేమో అనే భయంతో భూకబ్జా వేటలోఉన్నారన్నారు. ప్రజలకి ఇచ్చిన హామీలు ఎక్కడని ప్రశ్నించారు. ప్రజలను మరి ఇంత దారుణంగా మోసం చేస్తారా అని మండిపడ్డారు.

## పి ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలోసైబర్ భద్రతపై అవగాహన సదస్సు

**విజయవాడ పశ్చిమ జనవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల (అటానమస్)లో శనివారం కళాశాల డేటా సైన్స్ విభాగం, వుమెన్ ఆఫ్ వర్త్ డబ్ల్యూ ఓ డబ్ల్యూ క్లబ్ అనే విద్యార్థి క్లబ్ఆధ్వర్యంలో "డిజిటల్ యుగంలో సైబర్ భద్రత యొక్క ప్రాముఖ్యత" అనే అంశంపై సదస్సును నిర్వహించారు.ఈ సదస్సు 1,2,3 డేటా సైన్స్ విభాగం విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడింది, డిజిటల్ ప్రపంచంలోభద్రతగా ఉండేలా అవసరమైన జ్ఞానం మరియు ఆచరణలను విద్యార్థినులకు అందించడమే ఉద్దేశ్యం.ఈ కార్యక్రమానికి హైకోర్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ న్యాయవాది, న్యాయ సలహాదారు మరియు వసవ్య మహిళమండలి కార్యనిర్వాహక బోర్డు సభ్యురాలు శ్రీమతి పొలిశెట్టి సుభాషిణి ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఆమె సైబర్భద్రత, డేటా గోప్యత మరియు ఆన్లైన్ ముప్పులను ఎదుర్కొనే నివారణ చర్యలపై తన విశేష అనుభవాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శర్వణ కుమార్ హాజరై, ఈ ప్రాధాన్యమైన అంశంపైవిద్యార్థులకి అవగాహన కల్పించడం గొప్ప విషయమని ప్రశంసించారు. డేటా సైన్స్ హెడ్ ఆఫ్ డిపార్ట్ మెంట్ డాక్టర్అక్బర్ , విభాగం విద్యార్థుల వికాసానికి కట్టుబడి ఉందని తెలియజేశారు.



సెక్రటరీ చిట్టా అమర్ సుధీర్ మరియు ట్రెజరర్ కాజా రఘువయ్య వారి ప్రోత్సాహంతో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. డేటా సైన్స్అధ్యాపకులు ఈ సదస్సు విజయవంతంగా నిర్వహించడంలో తమ సహకారం అందించారు.ఈ కార్యక్రమాన్ని సంపాదకులు శ్రీమతి నవ్యశ్రీ టి , అసోసియేట్ ప్రొఫెసర్ మరియు డబ్ల్యూ ఓ డబ్ల్యూ క్లబ్ క్లబ్ కోఆర్డినేటర్, విజయవంతంగా సమన్వయం చేశారు. విద్యార్థులు ఈ సమావేశంలో ఉత్సాహంగా పాల్గొని, డిజిటల్ప్రపంచంలో భద్రంగా ఎలా ఉండాలో తెలుసుకున్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు ఎంపీ పుట్ట మహేష్ 50వేలు ఎమ్మెల్యే కామినేని 50 వేలు సహాయం.

**మండవల్లి జనవరి 25 (వార్తా ప్రభ)** ఈరోజు కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్,ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్ట మహేష్ కుమార్ తో కలిసి నిన్న మండవల్లి మండలం భైరవపట్నం గ్రామములో అగ్ని ప్రమాదం జరగగా ఘటనా స్థలానికి వెళ్లి భాధితులను పరామర్శించారు. అనంతరం నిరాశ్రయులైన కుటుంబాలకు స్వచ్ఛందంగా శాసనసభ్యులు కామినేని రూ.50,000/- మరియు ఎంపీ మహేష్ కుమార్ రూ. 50,000/- మొత్తం ఒక లక్ష రూపాయిలు అందించారు. ప్రముఖ సేవ సంస్థయిన సత్య సాయి సేవసంస్థ వారు సర్వం కోల్పోయిన కుటుంబాలకు బియ్యం నిల్వచేసే స్టీల్ డబ్బాలు,నిత్యావసర సరుఖులు ఎమ్మెల్యే,ఎంపీ ల చేతులు మీదుగా అందించారు. ఈ సందర్బంగా కామినేని మాట్లాడుతు చాలా దురదృష్టకరం షుమారు 20 కుటుంబాల ఇళ్ళు అగ్నికి ఆహుతి అవ్వటం చాలా దారుణం అని అన్నారు. ప్రమాదం వల్ల గాయపడిన క్షతగాత్రుల పరిస్థితి ప్రభుత్వ ఆసుపత్రి సుపరేంటెడెంట్ తో మాట్లాడి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. త్వరలోనే అధికారులతో మాట్లాడి మౌలిక వసతులను ఏర్పాటు చేస్తాం, అని ఎవరు అధైర్య పడవద్దు మీకు నేను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. శాసనసభ్యులు కామినేని కోరిక మేరకు దాతలుశ్యామల



ట్రేడర్స్ పార్ట్నర్స్ చాపరాల దుర్గాప్రసాద్, సజ్జా బాబీ కలిసి రూ. 50,000/-,చాపరాల బలరాముడు మనవరాలు చిన్నారి లాస్య రూ.10,000/గన్నమనేని సుధాకర్ (పసలపూడి నాని) కూరగాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ రాజకీయ చరిత్రలో నిజాయితీ నిరాడంబరతో జీవించిన నాయకులు ఇద్దరే

**ఒకరు లాల్ బహదూర్ శాస్త్రి అయితే మరొకరు కర్పూరీ ఠాగూర్**

**శాసనమండలి సభ్యులు దువ్వూరి రామారావు**



**విజయవాడ పశ్చిమ జనవరి 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారత దేశ రాజకీయ చరిత్రలోనే నిజాయితీ నిరాడంబరంగా జీవంచిన వారు ఇద్దరే ఒకరు లాల్ బహదూర్ శాస్త్రి ఐతే మరొకరు కర్పూరీ ఠాగూర్ అని శాసన మండలి సభ్యులు దువ్వూరి రామారావు వ్యాఖ్యానించారు. భారతరత్న కర్పూరి ఠాకూర్ శతజయంతి ముగింపు సందర్భంగా విజయవాడ బుక్ ఎగ్జిబిషన్ గ్రంథాలయ మందిరంలో శనివారం ఉదయం జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. రాజకీయాలతో నిమిత్తం లేకుండా వెనుకబడిన తరగతుల ప్రజలు అందరూ ఐక్యతగా ఉంటే సాధించడం సాధ్యమైనని అన్నారు. సభలో ముందుగా కర్పూరి ఠాకూర్ కు భారతరత్న ప్రకటించిన సందర్భంగా వివిధ పత్రికల్లో వచ్చిన వ్యాసాలతో కూడిన గ్రంథాన్ని ఆయన ఆవిష్కరించారు. ప్రముఖ సాహితీవేత్త విమర్శకులు గుంటూరు లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ కర్పూరి ఠాగూర్ అగ్రవర్ణాలతోనే కాకుండా బీసీలలో అగ్రవర్ణం భావజాలం కలిగిన వారితో కూడా పోరాటం చేయాల్సి వచ్చిందని అన్నారు. బీసీల్లో అత్యంత వేలుకుబడిన కులాలు వారు



కూడా అధికారంలో పాలుపంచుకున్నప్పుడే నిజమైన సాధికారిక అవుతుందని అన్నారు. ముఖ్య అతిథి సీనియర్ ఐఏఎస్ అధికారి బి. రామారావు మాట్లాడుతూనేటి తరం బీసీ నాయకులు యువకులు కర్పూరి ఠాగూర్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు మాట్లాడుతూ భవిష్యత్తు అంతా బీసీల దేనిని వ్యాఖ్యానించారు. గ్రంథ సంపాదకులు డాక్టర్ ఎం ప్రభాకర్, అన్నవరపు బ్రహ్మయ్య, సిహెచ్ వివి సత్యనారాయణలు మాట్లాడుతూ కర్పూరి ఠాగూర్ జీవితాన్ని పాఠ్య పుస్తకాలలో పాఠ్యాంశంగా ఉంచాలని కోరారు. బీసీ నాయకులు కొలనుకొండు శివాజీ, నమ్మి అప్పారావు లు మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాలకు అద్యుడిగా నిలిచే భారతరత్న కర్పూరం ఠాగూర్ వర్ధంతి, జయంతి వంటి కార్యక్రమాల సందర్భంగా ఆయనను గుర్తు చేస్తూ కేంద్ర ప్రభుత్వం లోని సమాచార శాఖ కనీసం ప్రకటనలు కూడా విడుదల చేయకపోవడం విచారకరమన్నారు. ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 'రాకేష్ విద్యాసంస్థల అధినేత ఎన్వి రావు, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఈ మీరా ప్రసాద్ ,సంక్షేమ సంఘం అధ్యక్షులు మల్కాపురం కనకారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మవరపు భాను ప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాల శిభిరం పై రెడ్డిగూడెం సబ్ ఇన్స్పెక్టర్ బి. మోహన్ రావు మెరుపు దాడి,




**రెడ్డిగూడెం జనవరి 25 (వార్తాప్రభ).**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం మండలం రెడ్డిగూడెం నూజివీడు వెళ్ళు రహదారి పక్కన మామిడి తోటలో శనివారం నాడు కోడిపందాలు వేస్తున్నారని సమాచారం అందటంతో రెడ్డిగూడెం ఎస్సై బి.మోహన్ రావు వారి సిబ్బందితో కలిసి కోడిపందాల శిబిరంపై మెరుపు దాడి చేశారు. ఈ దాడుల్లో 9 మందినీ అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 8150 -/ నగదు స్వాధీనం చేసుకున్నారు. మరియు 18 ద్విచక్ర వాహనాలను స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు.అనంతరం ఎస్సై బి.మోహన్ రావు మీడియాతో మాట్లాడుతూ మండలంలో ఎవరైనా కోడిపందాలు నిర్వహిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నిమ్రా వైద్య కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ ప్రోస్థోడెంటిస్ట్ డే



**ఇబ్రహీంపట్నం జనవరి 25(వార్తా ప్రభ ప్రతినిధి):-**స్థానిక నిమ్రా డెంటల్ కళాశాలలో అంతర్జాతీయ ప్రోస్థోడెంటిస్ట్ డే ను శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దంత వైద్య విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. పేపర్ ప్రజెంటేషన్, టీ షర్ట్ పెయింటింగ్, సోప్ క్వారీంగ్, పాట్ పెయింటింగ్ లలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సాహిత్య రెడ్డి మాట్లాడుతూ జనవరి 25వ తేదీన అంతర్జాతీయ ప్రోస్థోడెంటిస్ట్ డే నిర్వహించడం ఆనవాయితీగా జరుగుతుందని.. దీనిని పురస్కరించుకుని నిమ్రా దంత వైద్యశాలలో జనవరి 25 నుండి ఫిబ్రవరి 5 తేదీ వరకు తీసి పెట్టుకునే పళ్ళ సెట్ చికిత్సపై 50% రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. అవసరమైన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోస్థోడెంటిస్ట్ డిపార్ట్మెంట్ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ పద్మిని, ఇతర అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటు ఒక విలువైన ఆయుధం...

**ఏఎస్ పేట ఉప తహశీల్దారు వెంకటేశ్వర్లు**




**అనుమసముద్రంపేట జనవరి 25 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన ఏఎస్ పేటలో జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమాన్ని ఉప తహశీల్దారు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక తహశీల్దారు కార్యాలయం నుండి ఉప తహశీల్దారు వీఆర్వోలు బిఎల్వోలు సిబ్బంది విద్యార్థులతో కలిసి నగర ఖాన మీదుగా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం మానవహారంగా దరఖాస్తుల నినాదాలు చేశారు.ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఉప తహశీల్దారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటు ఎంతో విలువైనది అని తెలిపారు.ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ ను తొలి ఓటు హక్కు పొందిన వారిని శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో ఆర్ఐ మస్తాన్ వలీ ఏఎస్ఓ రాజేంద్ర వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## పశువుల ఆరోగ్యంతోనే అభివృద్ధి సాధ్యం




**కలువాయి జనవరి 24 (వార్తాప్రభ)**పశువులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆర్థికంగా అభివృద్ధి సాధ్యం అవుతుందని పశు వైద్యులు గంగాధర్ తెలిపారు.నెల్లూరు జిల్లా కలువాయి మండలం మాదన్నగారిపల్లిలో పశువైద్యశాల ఆధ్వర్యంలో పశు ఆరోగ్యం శిబిరాన్ని నిర్వహించారు.వైద్య శిబిరాల్లో పశువులకు నట్టల నివారణ గర్భ సంబంధిత వ్యాధులకు గొర్రెలకు మసూచి వ్యాధి నిరోధక టీకాలు వేసి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ,పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి, ముప్పిడి నాగేశ్వరరెడ్డి

**రెడ్డిగూడెం జనవరి 25 (వార్తాప్రభ):**పశువైద్య శిబిరలను సాద్వినియోగం చేసుకొని పశువులను రక్షించుకోవాలని నాగేశ్వరరెడ్డి పశుపోషకులను కోరారు. పశు వైద్య శిబిరాల ఏర్పాటుకు సహకరించిన మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కి మరియు కూటమి ప్రభుత్వానికి గ్రామ ప్రజలు, పశు పోషకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ శిబిరాలు పశువుల ఆరోగ్యం మెరుగుపరచడంలో మరియు వాటి ఉత్పాదకతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, ప్రభుత్వ సహకారం తీసుకోవాలని, పశువుల పెంపకంలో శాస్త్రీయ పద్ధతులు అవలంబించాలని, పశుసంవర్ధనలో సాంకేతికతను పాటించాలని, సేంద్రియ వ్యవసాయంలో పశువుల సహకారం తీసుకోవాలని తద్వారా మానవాళి ఆరోగ్యాన్ని పెంపొందించాలని నాగేశ్వరరెడ్డి కోరారు"ఈ కార్యక్రమం లో పశువైద్యధికారి గ్రామ పశుపోషకులు పాల్గొన్నారు.



# జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని ర్యాలీ






శేరిలింగంపల్లి,జనవరి 25 (వార్తాప్రభ):జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలో గల న్యూ బ్లూమ్ హైస్కూల్ సఫారీ నగర్ నందు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పూలపల్లి వెంకటరమణ (విశ్రాంత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్) విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ వారు జనవరి 25ను 'జాతీయ ఓటర్ల దినోత్సవము'గా 2011వ సంవత్సరము నుండి ఒక నినాదంతో నిర్వహిస్తున్నారు.ఈ సంవత్సరం 'ఓటింగ్ వంటిది ఏదీ లేదు - నేను కచ్చితంగా ఓటు వేస్తాను'అనే నినాదంతో నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ మరియు ప్రయివేటు పాఠశాలలు మరియు కళాశాలలో అవగాహన కార్యక్రమాలతో భాగంగా వక్తృత్వ,వ్యాస రచన,చిత్రలేఖనం పోటీలు అలాగే ర్యాలీలు నిర్వహిస్తుంటారు అని అన్నారు. భారత ఎన్నికల కమిషన్ ఆవిర్భావ దినోత్సవం.భారతదేశంలో ఎన్నికలు సజావుగా,నిష్పక్షపాతముగా నిర్వహించేందుకు రాజ్యాంగం ద్వారా 1950 జనవరి 25న ఏర్పాటు చేసిన స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన వ్యవస్థ ఎన్నికల కమిషన్. ఇది ప్రభుత్వ నియంత్రణకు లోబడి ఉండదు. దేశంలో రాష్ట్రపతి,ఉప రాష్ట్రపతి,లోకసభ,రాజ్యసభ, రాష్ట్రాల శాసనసభలు మరియు శాసనమండలులకు జరిగే ఎన్నికలను కమిషన్ నిర్వహిస్తుంది.ఎన్నికల నిర్వహణలో పర్యవేక్షణ, మార్గనిర్దేశకత్వం,నియంత్రణ చేయవలసిన బాధ్యతను రాజ్యాంగం కమిషనుపై ఉంచింది. ఎన్నికల కమిషన్ అధినేతను ప్రధాన ఎన్నికల కమిషనరు అంటారు. కమిషను ఏర్పడిన తొలినాళ్ళలో కేవలం ఒక్కరే కమిషనరుగా ఉండేవారు. 1993 అక్టోబరు 1వ తేదీ నుండి మరొక ఇద్దరిని చేర్చి త్రిసభ్య కమిషనుగా మార్చింది. ఈ ముగ్గురు కమిషనర్లతో పాటు ఢిల్లీలో ఉన్న కమిషను కార్యాలయంలో కొంతమంది డిప్యూటీ కమిషనర్లు మరియు 300 మంది అధికారులు మరియు సిబ్బంది ఉంటారు. అలాగే రాష్ట్రాలలో కూడా రాష్ట్ర ఎన్నికల కమిషన్ రాష్ట్రంలోని లోకల్ బాడీల ఎన్నికలు నిర్వహిస్తూ ఉంటుంది.భారత ప్రధాన ఎన్నికల కమిషనరుచేత రాష్ట్రాలలో నియమింపబడే ముఖ్య ఎన్నికల అధికారి మరియు కొందరు సహాయక సిబ్బంది ఉంటారు.ఎన్నికల సమయంలో మాత్రము ఎన్నికల నిర్వహణలో పాల్గొనేందుకు అవసరమైన 50 లక్షల పైచిలుకు సిబ్బంది యావత్తు ఎన్నికలు ముగిసే వరకు కమిషను అదుపాజ్ఞలలో ఉంటారు.ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమిస్తారు.పదవీకాలం ఆరు సంవత్సరాలు లేదా 65 సంవత్సరాల వయసు వచ్చే వరకు ఉంటుంది.18 సంవత్సరముల వయసు నిండిన అందరికి ఓటుహక్కును కల్పించడం మొదలగునవి అని తెలిపారు.ఈ సందర్భంగా అందరిచేత ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.సుకుమార్ సేన్ మొదటి ఎన్నికల కమిషనరుగా పనిచేశారు. ప్రస్తుతం రాజీవ్ కుమార్ 25వ భారత ఎన్నికల ప్రధాన కమిషనరుగా ఉన్నారు అని అన్నారు.ఈ సందర్భంగా పిల్లలచేత వీధులలో ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.ఫణికుమార్ మరియు సభ్యుడు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఉద్యమం-మహోన్నతమైనది - ఓయూ జెఏసి నేత దరువు అంజన్న

- మహా ప్రదర్శనను విజయవంతం చేద్దాం : మేకల నరసింహా
- బీసీ సంఘాలు మద్దతివ్వడం హర్షనీయం : దుడ్డు రాహుల్
- భారీగా తరలిన బిసి,దళిత సంఘాల నేతలు



కుత్బుల్లాపూర్ జనవరి 25 (వార్తాప్రభ) : గత 30 సంవత్సరాలుగా ఎస్సీ మాదిగ,మాదిగ ఉపకులాల ఏబిసిడి వర్గీకరణ జరగాలని జరుగుతున్న పోరాటం ధర్మబద్ధమైనదని ఓయూ జేఏసీ నేత దరువు అంజన్న అన్నారు, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గండి మైసమ్మలో చౌరస్తాలో శనివారం జరిగిన ప్రదర్శనను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ,1994న మొదలైన ఉద్యమం నేటికీ నిరంతరంగా కొనసాగుతున్న వైనాన్ని ఆయన కొనియాడారు, 30 సంవత్సరాల ఉద్యమ కాలంలో ఎందరో మాదిగ వీరులు అమరులయ్యారని వారి త్యాగం వృధా కాదని రేపు జరగబోయే ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ దానికి అంకితమని ఆయన అన్నారు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదలుకొని నేడు ఏర్పడ్డ తెలంగాణ లో సైతం అందరూ ముఖ్యమంత్రులు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు సంఘీభావం తెలిపారని మొన్న జరిగిన సుప్రీంకోర్టు తీర్పు అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో అందరికంటే ముందు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కు మద్దతు పలికారని ఆయన అన్నారు, ఫిబ్రవరి 7న హైదరాబాద్ మహానగరంలో జరగబోయే లక్ష డప్పులు- వేల గొంతుల మహా ప్రదర్శనను విజయవంతం చేసి మాదిగ మాదిగ ఉపకులాల బీసీ ఎస్సీ ఎస్టీ ల ఐక్యత చాటుదామని ఆయన ఉపన్యసించారు. డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల నరసింహ మాట్లాడుతూ, మాల మాదిగలు అయినా మనం ఎవరి వాటాలు వాళ్ళం పంచుకొని అన్నదమ్ములుగా కలిసిందామని అన్నారు, ఫిబ్రవరి 7న జరిగే మహాప్రదర్శనకు తెలంగాణ రాష్ట్రంలోని డప్పు కళాకారులందరూ పాల్గొని తమ దరువును మోగించాలని పిలుపునిచ్చారు, ఉద్యమకారుడు దుడ్డు రాహుల్ మాట్లాడుతూ, మాదిగలు చేస్తున్న ధర్మ యుద్ధానికి బీసీ సంఘాలు మద్దతు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని, బీసీ కవులు కళాకారులు మేధావుల ఐక్యవేదిక కు సారథ్యం వహిస్తున్న దరువు అంజన్న త్యాగం గొప్పదని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆనంద్, మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు డప్పు రామస్వామి, జర్నలిస్టు తొండ వెంకట్, తిరుపతన్న, జర్నలిస్ట్ సాయిరాజ్, రజక సంఘం రాష్ట్ర నాయకురాలు అంజలి, బుడ్డోళ్ళ అశోక్,హేమంత్ లాలయ్య, బహుదూర్ పల్లి అంజన్న, లింగప్రసాద్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తమ బి యల్ ఓ అవార్డ్ అందుకున్న పద్మ

### - అంగన్వాడీ టీచర్ ప్రొద్దుటూరి పద్మ



దంతాలపల్లి జనవరి 25 (వార్తా ప్రభ)మండలం వేములపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ ప్రొద్దుటూరి పద్మ గత పద్దెనిమిది సంత్సరాలుగా ఓటరు నమోదు కార్యక్రమంలో చురుకుగా పనిచేస్తూ ఉత్తమ సేవలు అందిస్తున్న%శీ%దుకు గాను జిల్లా ఉత్తమ బూత్ లెవల్ ఆఫీసర్(బి ఎల్ ఓ) అవార్డును పదిహేనోవ ఓటర్ దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎలక్షన్ అధికారి చేతుల మీదుగా ఉత్తమ బి ఎల్ ఓ అవార్డు అందుకున్నారు,ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ నా సేవలను గుర్తించి ఈ అవార్డును జిల్లా అధికారులు నాకు అందించినందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఇంకా నా సేవాలను ప్రజలకు మెరుగుగా అందించడానికి కృషి చేస్తానని అన్నారు,ఈ అవార్డు అందించిన జిల్లాకలెక్టర్,మరియు ఎన్నికల అధికారి మరియు మండల జిల్లా అధికారులకు ధన్యవాదాలు తెలియజేసారు

## భారీ ర్యాలీ నిర్వహించిన వికాస్ విద్యాసంస్థలు






విస్సన్నపేట జనవరి 25 (వార్తాప్రభ)స్థానిక మండలంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా వికాస్ విద్యా సంస్థల అధినేత నరెడ్ల నర్సిరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఓటు అనే వజ్రాయుధాన్ని ప్రతి ఒక్కరు ఎక్కువగా వినియోగించుకోవాలని ప్రజాస్వామ్య వ్యవస్థ పైన ప్రజలకు అవగాహన కల్పించారు .రెవెన్యూ పోలీస్ సచివాలయం సిబ్బంది తోపాటు టిడిపి నాయకులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. నరసాపురం గ్రామంలో ఇదే కార్యక్రమంలో భాగంగా టిడిపి సీనియర్ నాయకులు ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు సీనియర్ ఓటర్లకు పట్టు శాలువాలతో సుగంధాది పరిమళాలు వెదజల్లే పూలదండలతో భారీ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పిడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం.ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్

**హెల్మెట్లు ఆవశ్యకతపై అవగాహన పోలీస్ బైక్ ర్యాలీలో పాల్గొన్న. ఏలూరు ఎస్పీ, ఎమ్మెల్యే కామినేని, ఎంపీ పుట్ట మహేష్.**






కైకలూరు జనవరి 25 (వార్తా ప్రభ)జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని ఈ రోజు అనగా ఏలూరు జిల్లా ఎస్పీకె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ హెల్మెట్లు ఆవశ్యకత పై పోలీసులు బైకు ర్యాలీ సిఎన్ఆర్ గార్డెన్ నుండి ట్రావెల్స్ బంగ్లా వరకు జిల్లా ఎస్పీ స్వయముగా ద్విచక్ర వాహనము నడిపి ర్యాలీని, నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,ద్విచక్ర వాహనం నడిపే వారు రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ మంది హెల్మెట్లు ధరించని వారు మృత్యువాత పడుతున్నారన్నారు.ఇంటి నుండి ద్విచక్ర వాహనంపై బయలుదేరే ముందు తమకంటూ ఒక కుటుంబం ఉందని, తమకి ఏమైనా ప్రమాదం/ హాని జరిగితే, కుటుంబం అంతా బాధపడాల్సి వస్తుందనే విషయాన్ని గుర్తు తెచ్చుకోవాలన్నారు.హెల్మెట్ ధరించిన సమయంలో ఏదైనా ప్రమాదం జరిగినా చిన్న చిన్న దెబ్బలు తగిలి ప్రాణాపాయం లేకుండా బయట పడవచ్చని తెలిపారు.ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా హెల్మెట్ ధరించీ సురక్షితంగా గమ్యం చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు.కైకలూరు ఎమ్మెల్యే కామినేని మాట్లాడుతూ పోలీస్ వారు అంటే భరోసా అని, ద్విచక్ర వాహనం వాడే ప్రతి ఒక్కరూ కూడా హెల్మెట్ ధరించాలని, సందర్భంగా మోటార్ సైకిల్ నడిపే వారిపై జరిమానా విధించకుండా వారితో హెల్మెట్ కొనిపించాలని, మరియు వివిధ ప్రాంతాలలో పశువులు బహిరంగంగా తిరగడంపై చర్యలు తీసుకుని గోసాలలో తరలించాలని దాని వలన ప్రమాదం జరిగి ప్రాణాన్ని జరిగేటటువంటి ఆస్కారం ఉన్నది అని తెలియ చేసినారు.అనంతరం ఐజి మరియు జిల్లా ఎస్పీ కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్కు వెనుక భాగమున ప్రత్యేకముగా ఏర్పాటు చేయబడిన స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి సదరు ప్రాంతంలో మొక్కలను నాటినారు,ఈ కార్యక్రమం లో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ రావు, ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు,గన్ని వీరాంజనేయులు,ఏలూరు డిఎస్పీ డి శ్రావణ్ కుమార్, కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ,రూరల్ ఇన్స్పెక్టర్ వి రవి కుమార్, కైకలూరు టౌన్ ఎస్సైలు వెంకట్ కుమార్, శ్రీనివాస్, కైకలూరు రూరల్ ఎస్సై రాంబాబు, రామచంద్ర రావు, ముదినేపల్లి ఎస్సై వీరభద్ర రావు, కలిదిండి ఎస్ఐ వెంకటేశ్వరరావు,పోలీస్ సిబ్బంది మరియు కైకలూరు ప్రజలు పాల్గొన్నారు

## కొల్లేరు ప్రజలకు అండగా మేముంటాం,భయపడవద్దు.

**కొల్లేరు ప్రజల సమస్యలను సుప్రీంకోర్టులో వినిపిద్దాం. కొల్లేరు పరిరక్షణ సమావేశంలో పాల్గొన్న ఎంపీ,ఎమ్మెల్యేలు**



కైకలూరు జనవరి 25 (వార్తా ప్రభ) ఈరోజు కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన కొల్లేరు పరిరక్షణ సమావేశంలో ఏలూరు ఎంపీ పొట్ట మహేష్ యాదవ్, కైకలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు, ఏలూరు ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు మరియు ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విటల్ రావు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు. ఎంపీ పుట్ట మహేష్ యాదవ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో మరియు కేంద్రంలో కూడా మన ప్రభుత్వమే ఉందని, కొల్లేరు ప్రాంత ప్రజలు ఎవరు భయపడవద్దని, ఐదు కాంటూర్ నుంచి మూడో కాంటూర్ కు మార్చే ప్రయత్నం చేద్దామని కొల్లేరు సమస్యలపై కొల్లేరు ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులు పై అందరం కలిసికట్టుగా ఉండి సుప్రీంకోర్టులో మన బాధలు కొల్లేరు సమస్యలు తెలియజేద్దామని, కొల్లేరు ప్రజలంతా ఐక్యతతో ఉందామని అన్నారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ,కొల్లేరు ప్రజలందరికీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం,మీకు తోడుగా ఉంటామని సుప్రీంకోర్టు గైడ్లెన్స్ ప్రకారం ముందుకు వెళ్దామని మన కొల్లేరు రైతుల సమస్యలను,సుప్రీంకోర్టులో తెలియజేద్దామని కొల్లేరు ప్రజలంతా, ఐక్యతతో ముందుకు వెళ్దామని అన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఎంపీకి అలాగే ఎమ్మెల్యేలకు అందరికీ కూడా హృదయపూర్వక ధన్యవాదాలు అని అలాగే కొల్లేరు ప్రాంతం నుంచి వచ్చిన ప్రతి ఒక్క నాయకులకు అలాగే నియోజకవర్గ కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.



## డిప్యూటీ తహసీల్దార్ కు ఉత్తమ అవార్డు

తాడిపత్రి జనవరి 25 (వార్తాప్రభ)అనంతపురం జిల్లాలో ఎలక్షన్ సెల్కు సంబంధించి ఉత్తమ సేవలందించిన తాడిపత్రి ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ నాగేంద్ర ప్రసాద్ను జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ అభినందించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి మలోలా అవార్డు, సర్టిఫికెట్లను అందజేశారు. డిప్యూటీ తహశీల్దార్ నాగేంద్ర ప్రసాద్కు మండల అధికారులు అభినందనలు తెలిపారు..

## కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ఎండి ఫక్రొద్దీన్

**జిల్లా అధ్యక్షులు మైమూద్ ఖాన్ చేతుల మీదుగా నియామకం**



భద్రాద్రి కొత్తగూడెంజిల్లా జనవరి 25 వార్తా ప్రభ (ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ఎండి ఫక్రొద్దీన్ నీ మైనార్టీ జిల్లా అధ్యక్షులు మైమూద్ ఖాన్ శుక్రవారం నియమించారు. మైనార్టీ ఆఫీస్ ఓపెనింగ్ సందర్భంగా నియామకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ ...నాపై నమ్మకం ఉంచి నాకు ఇంత పెద్ద బాధ్యతలు అప్పజెప్పిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ విధివిధానాలకు కట్టుబడి ఉంటానని ,పార్టీ అభివృద్ధికి, ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు ప్రజ ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా నా శాయశక్తుల పోరాడుతున్నానని అన్నారు .ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు మైమూద్ ఖాన్ ,అసెంబ్లీ ప్రెసిడెంట్ గౌస్ ,మొయినుద్దీన్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ కరీం పాషా, జిల్లా సెక్రెటరీ గౌస్ పాషా, టౌన్ ప్రెసిడెంట్ జానీ పాష ,టౌన్ వైస్ ప్రెసిడెంట్ అక్బర్, టౌన్ సెక్రటరీ కమ్మర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అయ్యప్ప స్వామి 45 వ అన్నసంతర్పణ



పెనమలూరు జనవరి 25 (వార్త ప్రభ ప్రతినిధి ) నేడు పెనమలూరులో 45 వ అయ్యప్ప అన్నసమాధాన నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.45 ఏళ్ళ కిందట నుండి ప్రతి ఏడాది ఈయొక్క అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహిచటం జరుగుతుంది అని తెలిపారు .పెనమలూరు ఏన్నారైలు అయ్యప్ప అన్నసంతర్పణ కార్యక్రమనికి 1,94,550 ల సొమ్మును సేకరించి స్వగ్రామానికి పంపారు.ఏన్నారై ల ప్రతినిధులు మోర్ల నరంద్ర బాబు, పాలడుగు ప్రవీణ్, జాస్తి పూర్ణ రావు, దాసరి సాంబ, గ్రామస్తులు, కమిటీ సభ్యులు అయ్యప్ప అన్నసంతర్పణ కార్యక్రమంలో భక్తులు పాలుగ్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## ప్రైవేట్ లెక్చరర్స్ యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ



ఎల్బీనగర్/వార్తప్రభ (జనవరి 25):తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ వారి నివాసంలో ఆయన చేతుల మీదుగా టి.ఎల్.యు నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. అధ్యాపకుల,లెక్చరర్ల సమస్యల పరిష్కార ఎజెండానే టి.ఎల్.యు ప్రధాన కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు,విబిరుషి, రాష్ట్ర కోఆర్డినేటర్ లయన్ డా.బి. విజయ రంగ, జై గణేష్ భక్తి చైర్మన్ జైన్ చారి,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భద్రతకై డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి : ప్రిన్సిపల్ ఎన్. సుధాకర్ రెడ్డి



తిరుపతి :జనవరి 25 (వార్తాప్రభ) ఎస్ వి సి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం వాహన భద్రత కార్యక్రమంలో భాగంగా స్థానిక శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల ,శ్రీ అ న్న మా చా ర్య ఇంజనీరింగ్ కళాశాల, శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాల, అకార్డు స్కూల్, మరియు ఎడిఫై స్కూల్ బస్సుల డ్రైవర్ల కు మరియు స్థానిక ఆర్టీసీ సంస్థలో హెవీ మోటార్ వాహనాల డ్రైవింగ్ నందు శిక్షణ పొందుతున్న డ్రైవర్లకు రహదారి భద్రతపై తిరుపతి రవాణా శాఖ మోటర్ వాహన తనిఖీ అధికారులు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థుల భద్రత ప్రధాన ధ్యేయంగా వాహన డ్రైవర్లను ప్రతినిత్యము అప్రమత్తం చేస్తున్నామని తెలియజేశారు. వారి స్వీయ అనుభవం తెలియ చేస్తూ రహదారి ప్రమాదాలు ప్రతి ఒక్కరి కుటుంబంలో ఎంతో కొంత విషాదాన్ని మిగిల్చాయని అటువంటి శోక తప్త అనుభవాన్ని తాను తన తండ్రి విషయంలో చవి చూశానని కేవలం మద్యం సేవించి వాహనాన్ని నడిపే డ్రైవర్ వల్ల ఈ విషాదం జరిగిందని బాధాతప్త హృదయంతో తెలియజేశారు. ఆరోగ్యంగా ఉన్న మనిషి ప్రాణం కేవలం డ్రైవర్ వాహనం నడిపే విషయంలో వహించే నిర్లక్ష్యం వలన జరుగుతోందని ఆ నిర్లక్ష్య మహమ్మారి నుంచి డ్రైవర్లను బయటకు రమ్మని తెలియజేయడం జరిగింది. అనంతరం జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మోటార్ వాహనాల చట్టం 1989 రూల్ 185 నందు సవరణ చేసిన క్లాజ్ (%+%) నందు పొందుపరచబడిన 32 నిబంధనల గురించి డ్రైవర్లకు తెలియజేశారు. పేరెంట్స్ కమిటీ తీసుకోవాల్సిన బాధ్యతలను కూడా గుర్తు చేశారు. అనంతరం మోటార్ వాహనాల తనిఖీ అధికారి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ముఖ్యంగా స్కూలు బస్సులు, కాలేజీ బస్సులు నడిపే డ్రైవర్లు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించమని నేత్ర పరీక్షలు విధిగా ఎప్పటికప్పుడు చేయించుకోవాలని తెలియజేశారు. మోటార్ వాహనాలు తనిఖీ అధికారి శ్రీ శ్రీనివాస రావు మాట్లాడుతూ నూతనంగా వచ్చే వాహనాల్లో ఉన్న ఫైర్ సేఫ్టీ ప్రొటెక్షన్ డివైస్ గురించి మరియు వాహన సాంకేతిక అంశాలని కూలంకుశంగా వివరించారు. మోటారు వాహనాల తనిఖీ అధికారి అతికా నాజ్ మాట్లాడుతూ ప్రమాదం జరిగినప్పుడు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిని సత్వరమే గోల్డెన్ అవర్ లోగా ఆస్పత్రికి తరలించాలని మంచి సమరిటన్ (గుడ్ సమారిటన్) లా వ్యవహరించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నిఘా మోటార్ వాహనాల తనిఖీ అధికారులు మోహన్ కుమార్, వెంకటరమణ నాయక్, మరియు ఆంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు

# అగస్తేశ్వరునికి పారిశ్రామికవేత్త భూరి విరాళం



**పెడన,జనవరి 25 (వార్తాప్రభ) :** పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ గంగా పార్వతి సమేత అగస్తేశ్వర స్వామికి కలిదిండి కి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త లక్ష్మీపురపు అజయ్ బాబు స్ట్రాంగ్ రూమ్ తో పాటు వాటర్ ట్యాంక్ నిర్మాణానికి అవసరమైన మొత్తాన్ని విరాళంగా అందజేసేందుకు ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు సమక్షంలో దేవాలయ కమిటీ చైర్మన్ బళ్ల ప్రసాద్ కమిటీ సభ్యులు లకు హామీ ఇచ్చారు. ఈ మేరకు శనివారం శాసనసభ్యుల వారి కార్యాలయంలో అందరి సమక్షంలో తమ నిర్ణయాన్ని అజయ్ బాబు ప్రకటించారు కాగా దాత ను ఎమ్మెల్యే మరియు కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి వేద పండితులచే ఆశీర్వచనం తెలిపారు ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు చందన నారాయణరావు బొడ్డు దీక్షానందుడు ఊటుకూరి ప్రకాశరావు మామిడి ప్రసాదరావు ఇమ్మడి నాగపోతరావు బూసం అగస్త్యయ్యా దివి రాజు కొత్త నవీన్ కుమార్ వాసా సాంబశివరావు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో ఘనంగా ఓటర్ల దినోత్సవం

**● సీనియర్ సిటిజన్లు,యంగ్ ఓటర్ల ను సన్మానించిన యమ్.శ్రీనివాసు**








**మైలవరం,జనవరి 25 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 15 వ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 82- మైలవరం అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి మరియు పౌరసరఫల శాఖ జిల్లా మేనేజర్ యం.శ్రీనివాసు (డిప్యూటీ కలెక్టర్ )విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన సీనియర్ ఓటర్ల ను,యంగ్ ఓటర్లను సన్మానించినారు. అనంతరం శ్రీనివాసు మాట్లాడుతూ ఓటు అనేది ప్రజాస్వామ్యానికి ప్రాణం అని, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.ఓటు హక్కు ఉపయోగించటం ద్వారా మంచి నాయకత్వాన్ని ఎన్నుకోవచ్చని, ఇది ప్రజల బాధ్యత అని ఆయన వివరించారు.ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యాస రచన, ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రములో తహశీల్దార్ అబ్దుల్ ధరియా,డిప్యూటీ తహశీల్దార్ మోతీయ, కళాశాల ప్రిన్సిపాల్ ఇళ్ల రవి కళాశాల సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాలుగు వందల మూగజీవాలకు ఉచిత వైద్య సేవలు





**పెడన,జనవరి 25 (వార్తాప్రభ) :** పశుసంవర్ధక శాఖ అధ్వర్యం లో శనివారం పోతేపల్లి గ్రామం లో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాలలో మూగ జీవాలకు ఉచిత వైద్య సేవలు అందించారు .పోతేపల్లి లో నిర్వహించిన పశు వైద్య శిబిరాన్ని పోతేపల్లి గ్రామ ఇంచార్జ్ కాటం మధుసూధనరావు కమ్మిలి మధు బండి శివ ముఖ్య అతిధులు గా పాల్గోని ప్రారంబించారు. ఈ కార్యక్రమం లో 100 గొర్రెలకు టీకాలు 200 గొర్రెలకు నట్టల నివారణ మందు 30 దుండాలకు నట్టల నివారణ మందు 30 పెద్ద పశువులకు నట్టల నివారణ మందు,2 కృత్రిమ గర్భధారణలు 10 తిరగబోర్లె పశువులకు 20 పశువులకు సాధరణ వైద్య చికిత్సలు అందించుట జరిగినది మొత్తము 50మంధి పాడి రైతులు .ఈ వైద్య శిబిరాన్ని సాధ్వినియోగం చేస్కునట్లు మండల పశువైద్య అధికారి డా.దీపక్ దానియల్ తెలియచేశారు.ఈ కార్యక్రమం లో ఎస్ వి రామారావు ఎమ్ వీరబాబు ఈశ్వరమ్మ కే .రంజిత వి గ్లోరీ పశు వైద్య సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# రాక్ డాన్స్ అండ్ యోగా స్పోర్ట్స్ అకాడమీ ప్రారంభం



**కాకినాడ,జనవరి 25 (వార్తాప్రభ) :** ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో ధనవంతులు కంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్న వారే గొప్పవారని కాకినాడ స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. కాకినాడ మెయిన్ రోడ్డు తిలక్ స్ట్రీట్ లో బిన్యూ మొబైల్ షోరూం ఎదు రుగా ఏర్పాటు చేసిన రాక్ డాన్స్ అండ్ యోగ స్పోర్ట్స్ అకాడమీని ఎమ్మెల్యే కొండబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి వ్యాయామంతో పాటు యోగా చాలా అవసరమని నగరంలో ఇలాంటి యోగా శిక్షణ ద్వారా యువత ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు. అనంతరం డాన్స్ అకాడమీ డైరెక్టర్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ తమ డ్యాన్స్ అకాడమీ, యోగా శిక్షణ ద్వారా ఎంతో మంది యువకులు వాళ్ల నైపుణ్యాల ద్వారా ఎన్నో పథకాలను సాధించారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ శేషారెడ్డి,భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు చిక్కిన విశ్వేశ్వర రావు,కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తనయుడు , యువ నాయకుడు పంతం సందీప్, జితేంద్ర,రాధిక, యోగా గురువు చిట్టిబాబు,ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిజంలో విశేష సేవలకు గుర్తింపుగా సొపాటి ప్రకాష్ బాబుకు గౌరవ డాక్టరేట్




**తిరుపతి,జనవరి 25 (వార్తాప్రభ) :** జర్నలిజం, సామాజిక సేవలో అందించిన విశేష సేవలకు గుర్తింపుగా ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ సొపాటి ప్రకాష్ బాబుకు భారత్ వర్చ్యువల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. శనివారం కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో యూనివర్సిటీ కాన్వకేషన్ జరిగింది. వర్సిటీ చైర్మన్ డాక్టర్ తంగవేలు, డీన్ డాక్టర్ స్వామి చేతుల మీదుగా ఈ గౌరవ డాక్టరేట్ ను ప్రకాష్ బాబు అందుకున్నారు. తిరుపతిలో రెండు దశాబ్దాలుగా జర్నలిజం రంగంలో ప్రకాష్ విశేష సేవలు అందిస్తున్నారు. సమాజాన్ని చైతన్య పరిచేలా తన వార్తా కథనాల ద్వారా కృషి చేశారు. కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి మాతృమూర్తి ఒకరు వకుళమాత ఆలయ దుస్థితి పైన 'అమ్మకు దుర్గతి' అంటూ రాసిన కథనాలు టీటీడీలో సంచలనంగా మారాయి. తరువాత దాదాపు రూ.15 కోట్లకు పైగా నిధులతో పేరూరు బండ పైన వకుళమాత ఆలయం జీర్ణోదారణ చేయడం గమనార్గం. అలాగే మెడికల్ మాఫియా పై, స్వర్ణముఖి నది ఆక్రమణలపైన, ప్రభుత్వ భూములు కబ్జాలపైన, ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీయటంలోనూ ప్రకాష్ బాబు విశేషంగా కృషి చేశారని యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ తంగవేలు కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ మీడియా స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా, డెమొక్రటిక్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రకాష్ పనిచేస్తున్నారు. ప్రతిష్టాత్మక తిరుపతి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులుగా జర్నలిస్టులకు సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా గౌరవ డాక్టరేట్ అందుకున్న ప్రకాష్ మాట్లాడుతూ ఈ అవార్డు మెరుగైన సమాజం కోసం పగలనక రాత్రి అనక కష్టపడుతున్న జర్నలిస్టులందరికీ దక్కిన గౌరవంగా భావిస్తున్నామన్నారు. అవార్డు తనపై మరింత బాధ్యత పెంచిందన్నారు. అవార్డు స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామన్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది..





**గుంటూరు,జనవరి 25 (వార్తాప్రభ) :** పందెళ్ళ వెంకట వినయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా వర్సటైల్ సర్వీసెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక నాయుడుపేటలోని డంపింగ్ యార్డులో నివసిస్తున్న నిరుపేదలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగినది. డంపింగ్ యార్డులో భోజనం ఏర్పాటు చేయడం వల్ల అక్కడ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు అని ట్రస్ట్ చైర్మన్ పాశం శ్రీకృష్ణదేవరాయ యాదవ్ అన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం మన పరిసర ప్రాంతాలలో నివసించే నిరుపేదలకు ఒక పూట అన్నం పెట్టడం చాలా మంచి కార్యక్రమం మనమందరం కూడా నెలలో కొంత డబ్బులు కేటాయించుకుని వాటితో మనకి వీలైనంతవరకే నిరుపేదలకు అన్నదానం చేయడం వల్ల వారి ఆకలి తీర్చిన వారు అవుతాం కాబట్టి ప్రతి ఒక్కరు కూడా అన్నదానం కార్యక్రమంలో భాగస్వామి అవ్వడం చాలా అవసరం ట్రస్ట్ సభ్యులు పాశం సర్దార్ అభినంద్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు కోనంకి మురళీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ హిందూ పురాణాల ప్రకారం దానాల్లో ఉత్తమమైన దానం అన్నదానమని పెద్దలు చెబుతారు. ఎందుకంటే ఒకపూట భోజనం పెట్టి ఆకలితో ఉన్న వారి కడుపు నింపొచ్చు. ఇలా ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఆనంగి కృష్ణ తేజ యాదవ్, సాయి తేజ, పందెళ్ళ రాంబాబు యాదవ్ మరియు వరలక్ష్మి పాల్గొన్నారు.

# రంగ రంగ వైభోగంగా శ్రీ భద్రావతి సమేత భావన రుషి కళ్యాణ సంబరాలు



**విస్సన్నపేట,జనవరి 25 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో శ్రీ బద్రావతి సమేత భావనరిసి స్వామి వారి కళ్యాణ ఉత్సవ మహోత్సవ వేడుకలు పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వస్తిశ్రీ చంద్రమనేన శ్రీ క్రోధి నామ సంవత్సర పుష్య బహుళ ఏకాదశి తత్కాల ద్వాదశి అనగా 25వ తేదీ స్థిరవారం రాత్రి 8 గంటల 25 నిమిషాలకు జ్యేష్ట నక్షత్ర యుక్త సింహాలగ్న పుష్కరాంశం నందు శ్రీ బృగవంశ సంజాతులు మృఖండ మహా రుషి పవిత్రులు శ్రీ మార్కండేయ మహా ఋషి పుత్రుడకు శ్రీ భవనా ఋషి స్వామికి ని శ్రీ భద్రావతి దేవికిని స్థానిక పద్మశాలియ సంఘ భవనం నందు కళ్యాణం నైనానందకరంగా నభూతో నభవిష్యతి అన్న చందంగా వేద పండితుల నిర్ణయించిన బ్రహ్మ ముహూర్తంలో నిర్వహించారు. తోరణాపు ఆకు అలంకరణతో ప్రారంభమై బస్టాండ్ సెంటర్ నందు శనివారం మధ్యాహ్నం హోమం కొమ్ము కొయ్య డోలు కోలాటం బాణాసంచా సన్నాయి తప్పెట్లతో శోభాయమానంగా నారసాలు ధరించి ఖడ్గాలు విన్యాసాలతో వాక్చాతుర్యంతో ఊరేగింపుగా గుడికి తరలి వెళ్లారు. పద్మశాలి కుల బాంధవులు వందలాదిమంది సమక్షంలో శ్రీ బద్రావతి సమేత భావన ఋషి స్వామివార్లకు నభూతో నా భవిష్యతి అన్న చందంగా జరిగిన వివాహానంతరం స్వామి వారి ఊరేగింపు మహోత్సవంగా పట్టణంలోకి భారీ ఎత్తున తరలి వెళ్లారు. పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు గుడ్డల రాంబాబు సభ్యులు మీడియా సమావేశం తెలియజేశారు.

# విద్య పై అవగాహనా సంతకాల సేకరణ




**పెడన,జనవరి 25 (వార్తాప్రభ) :** అంతర్జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్య పై అవగాహన సంతకాల సేకరణ జరిగింది.వరల్డ్ వైజ్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ (డబ్ల్యూ సి ఆర్ పి) పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కృష్ణాజిల్లా డబ్ల్యూ సి ఆర్ పి చైర్మన్ డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) పెడన చైర్మన్ చిట్టూరి పశు పతినాథ్ బాబు సంయుక్త ఆధ్వర్యంలో సంతకాల సేకరణ జరిగింది.పెడన పట్టణంలోని విజయానంద కాలేజ్ సాయిబాబా హై స్కూల్ కళాంజలి హై స్కూల్ బస్టాండ్ సెంటర్ బంగ్లా స్కూల్ సెంటర్ బంటుమిల్లి రోడ్డు సెంటర్ తదితర ప్రాంతాలలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కృష్ణాజిల్లా డబ్ల్యూ సి ఆర్ పి చైర్మన్ డా. కొల్లూరి చిన్న మాట్లాడుతూ బాల్యం నుంచి మంచి విద్యను అభ్యసించినట్లయితే అది వెలకట్టలేని సంపాదన అనిఅన్నారు.ప్రపంచంలో ఎక్కడైనా మంచి ఉద్యోగం సాధించవచ్చు అని అన్నారు. పెడన చైర్మన్ పశుపతినాథ్ బాబు మాట్లాడుతూ చదువుకుంటూ నిరక్షరాశులు ఎవరైనా ఉన్నాయెడల వారిని కూడా చదువుకోటానికి తగు ప్రోత్సాహం ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సాయిబాబా హై స్కూల్ ప్రిన్సిపల్ టీ. మధుసూదన రావు విజయానంద కాలేజ్ ప్రిన్సిపాల్ ఏ. నాగమల్లేశ్వరరావు కళాంజలి హైస్కూల్ ప్రిన్సిపల్ కోలవెన్ను దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటుతో ప్రజాస్వామ్య విలువలను కాపాడాలి-డా.కె.అప్పారావు

**● ఎల్ బి ఆర్ సి ఇ లో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం**





**మైలవరం,జనవరి 25 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ లో శనివారం కళాశాల యన్ యస్.యస్.యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు మాట్లాడు తూ ఓటు హక్కు ప్రతి ఒక్కరి జన్మ హక్కు అని ఓటు హక్కు ద్వారా నిష్పక్షపాతమైన పాలన సాధ్యమవు తుందన్నారు.నవ సమాజ నిర్మాణానికి ఓటు ఆయుధమని తద్వారా ప్రజాస్వామ్యంలో విలువలు పెంపొందించాలన్నారు.ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఓటు హక్కు పొందే విధం గా ఓటుహక్కు విశిష్టతను తెలియజే యాలన్నారు.ఓటు హక్కు మనుషుల యొక్క ఆత్మవిశ్వాసాన్ని చాటుతు ందని ఓటుతో ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని తెలిపారు.కళాశాల విద్యార్థులచే ఓటర్ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు.అలాగే కలెక్టర్ మరియు కమిషనరేట్ వారు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ర్యాలీలో కళాశాల యన్.యస్.యస్. ప్రోగ్రామ్ అధికారి డా.బి.శివ హరిప్రసాద్ ఎన్ .ఎస్.ఎస్.వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ ఎస్.ఉమామహేశ్వర రెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం పై దాడులు తగదు

**● కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ ప్రకటన కరపత్రాలు పంపిణీ**



**కంచికచర్ల,జనవరి 25 (వార్తాప్రభ) :** ఏ ఐ సి సి మరియు పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, అనే కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు కంచికచర్ల పట్టణంలో చెవిటికల్లు సెంటర్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొర్ర కిరణ్ నందిగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మందా వజ్రయ్య పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. జాతీయ రహదారిపై పలు దుకాణాలలో బాటసారులకు రైతు బజార్లో రాజ్యాంగ ప్రకటన కరపత్రాలను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బొర్ర కిరణ్ మందా వజ్రయ్య మాట్లాడుతూ ప్రజలలో విద్యార్థులలో రాజ్యాంగం గురించి తెలియజేయాలని ఆలోచనతో రాజ్యాంగం యొక్క స్ఫూర్తిని ప్రతి పౌరునికి తెలియాలని ఉద్దేశంతో కరపత్రాలను పంచటం జరిగిందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రాజ్యాంగంపై దాడులు జాతీయ నాయకులకు అవమానపరిచే విధంగా మాట్లాడుతున్న ఈ బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతి పౌరుడు కి రాజ్యాంగం స్ఫూర్తి తెలిపేలా కంచికచర్ల పట్టణంలో జాతీయ రహదారిపై రైతు బజార్ నందు ప్రధాన సెంటర్లలో కరపత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమీషా వెంటనే మంత్రివర్గం నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ముందుకు తీసుకెళ్తామని అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించేంతవరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదని బొర్రా కిరణ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి పోతురాజు, ఏసుదాసు, చిలుకూరి సర్పంచ్ గొంది సురేష్, గించుపల్లి అనిల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొట్టారు రవిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సూదులు పూర్ణ, నారిసెట్టి శ్రీనివాసరావు, అక్కల ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీనియర్ ఓటర్లకు ఘన సన్మానం



**నందిగామ,జనవరి 25 (వార్తాప్రభ) :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది వజ్రాయుధంతో సమానమని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని వక్తలు కోరారు.శనివారం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ అమిత్ లక్ష్మీశా ఆర్డీవో కే బాలకృష్ణ మండల రెవెన్యూ అధికారి ఎం సురేష్ బాబు ఆదేశాలతో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పలువురు సీనియర్ ఓటర్లకు రెవెన్యూ అధికారులు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో దేవినేని వెంకటరమణ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు,వార్డు కౌన్సిలర్ మారం అమరయ్య,వార్డు ఇన్చార్జిలు షేక్ ఇమామ్ జానీ,మనుబోతుల శ్రీరామ్, రెవెన్యూ డిప్యూటీ తహసిల్దార్ ఆంజనేయులు,రెవిన్యూ ఇన్స్పెక్టర్ లావణ్య,అధికారులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల జనన మరణ నమోదు కమిటీ నియామకం



**నందిగామ/ చందర్లపాడు,జనవరి 25 (వార్తాప్రభ) :** ప్రతి గ్రామంలోనూ జనన మరణాల నమోదు కార్యక్రమం నూటికి నూరు శాతం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మండల అభివృద్ధి అధికారి నాంచారయ్య అన్నారు.శనివారం చందర్లపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఎండిఓ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జనన మరణముల నమోదు నిమిత్తము నూతన కమిటీని మండల అధికారులు నియమించారు. ఈ సమావేశంలో ఎం ఓ కన్వీనర్ సుమానిరుద్, ఎం ఓ డాక్టర్ వల్లి పద్మ, మండల పరిధిలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో పాటు నందిగామ పురపాలక సంఘం కమిషనర్, సిడిపిఓ అధికారి తదితరులను కమిటీ సభ్యులుగా నియామకం చేశారు.

# కీర్తిశేషులు కవాటి ధరమ్మ యాదవ్ కు ఘన నివాళి



**హైదరాబాద్, జనవరి 25 (వార్తాప్రభ) :** కీర్తిశేషులు కవాటి ధరమ్మ యాదవ్ దశదిన కర్మ తేదీ 24 జనవరి 2025 శుక్రవారం రోజు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి కుసుమాలు జల్లి ఘన నివాళులు తెలియజేశారు. వారు మాట్లాడుతూ మీరు మంచికి మారుపేరని అనురాగం ఆప్యాయత కలవారని మీ మంచితనాన్ని మా హృదయాలలో నిక్షిప్తం చేసి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారని మీ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానని అన్నారు. శోకతప్తా హృదయాలతో నిండిపోయిన కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గాన రచయి-త గాయకులు నర్సింగ్ ముదిరాజ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా యాదవ మహాసభ అధ్యక్షులు రాములు యాదవ్, దేవేందర్, కే నరసింహ యాదవ్, పాండు ముదిరాజ్, తెలుగు సుభాష్ ముదిరాజ్, బి సంతు కటికే, హిమాయత్ నగర్ మాజీ సర్పంచ్ అశోక్ యాదవ్, మరియు కావాటి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొని శ్రద్ధాంజలి తెలిపారు.

# జనసేన శంకర్ కు నామినేటెడ్ పదవి..?



**పెనుగంచిప్రోలు, జనవరి 25 (వార్తాప్రభ) :** జగ్గయ్యపేట నియోజకవర్గం లోని పెనుగంచిప్రోలు మండలం లో శివాపురం గ్రామం కు చెందిన జనసేన నాయకులు లగడపాటి శంకర్ కు జగ్గయ్యపేట తెలుగుదేశం పార్టీ అధిష్టానం నామినేట్ పదవి ని ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల లో టీడీపీ కూటమి బలపరిచిన శ్రీ రామ్ రాజగోపాల్ ఎన్నికల ప్రచారం లో జనసేన పార్టీ నాయకులు గా లగడపాటి శంకర్ పాల్గొని వారి గెలుపుకు తన వంతు కృషి చేశారు అనటంలో ఎలాంటి సందేశం లేదు, శ్రీరామ్ బ్రదర్స్ తో కూడ శంకర్ కు మంచి సన్నిహిత సంబంధాలు కలిగి ఉండటం తో నియోజకవర్గం లో నియమించబడే నామినేట్ పదవులల్లో అవకాశం కల్పించెందుకు ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య సుముకత వ్యక్తం చేసినట్లు సమాచారం, రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం రావడం వలన జనసేన కు కూడ కొన్ని పదవులను కేటాయించే సమయం శంకర్ కు గ్రామం లోని సహకార సం ఘం లేదా ఇతర పదవుల లో సము శి త పదవిని ఇస్తారని ప్రచారం జరుగుతుంది.. ఏ పదవి ఇస్తారో వేసి చూదాం!!

# జిల్లాకే మణిహారం ఎమ్మార్వో కే లక్ష్మీ కళ్యాణి




**విస్సన్నపేట,జనవరి 25 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో జరిగిన నీటి సంఘాల ఎన్నికలలో శాంతియుత వాతావరణంలో సజావుగా ఎన్నికలు జరిగేందుకు పథకరచన చేసిన మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణికి జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డు సాధించారు. ఓటర్ల దినోత్సవం సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు జరిగిన రాష్ట్రస్థాయి అవార్డుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో ఏపీ సిఎస్ విజయానంద్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. రాష్ట్రంలో 23 మంది ఆర్డీవోలకు 23 మంది ఎంఆర్ఓ లకు అవార్డులు రాగా ఎన్టీఆర్ జిల్లాకు వచ్చిన ఒకే ఒక్క అవార్డు విసన్నపేట మండలానికి రావడం పట్ల రాజకీయ పార్టీల నాయకులు పలు శాఖల ఉద్యోగులు మీడియా మిత్రులు చాంబర్ కామర్స్ ఆధ్వర్యంలో వ్యాపారస్తులు స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వా హకులు తదితరులు ఫోన్లు ద్వారా ఫేస్బుక్ వాట్సప్ టెలిగ్రామ్ ఇన్స్టాగ్రామ్ తదితర మాధ్యమాల అనుసంధానంగా అభినందనలు తెలియజేస్తూ జిల్లాకే మ ణిహారం ఎమ్మార్వో లక్ష్మి కళ్యాణి అని సర్వత్రా అంటున్నారు.

# విద్యార్థుల భద్రతకై డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి : ప్రిన్సిపల్ ఎన్. సుధాకర్ రెడ్డి





**తిరుపతి,జనవరి 25 (వార్తాప్రభ) :** ఎస్ వి సి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం వాహన భద్రత కార్యక్రమంలో భాగంగా స్థానిక శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల ,శ్రీ అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల, శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాల, అకార్డు స్కూల్, మరియు ఎడిఫై స్కూల్ బస్సుల డ్రైవర్ల కు మరియు స్థానిక ఆర్టీసీ సంస్థలో హెవీ మోటార్ వాహనాల డ్రైవింగ్ నందు శిక్షణ పొందుతున్న డ్రైవర్లకు రహదారి భద్రతపై తిరుపతి రవాణా శాఖ మోటర్ వాహన తనిఖీ అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఇంజ నీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థుల భద్రత ప్రధాన ధ్యేయంగా వాహన డ్రైవర్లను ప్రతినిత్యము అప్రమత్తం చేస్తున్నామని తెలియజేశారు. వారి స్వీయ అనుభవం తెలియ చేస్తూ రహదారి ప్రమాదాలు ప్రతి ఒక్కరి కుటుంబంలో ఎంతో కొంత విషాదాన్ని మిగిల్చాయని అటువంటి శోక తప్త అనుభవాన్ని తాను తన తండ్రి విషయంలో చవి చూశానని కేవలం మద్యం సేవించి వాహనాన్ని నడిపే డ్రైవర్ వల్ల ఈ విషాదం జరిగిందని బాధాతప్త హృదయంతో తెలియజేశారు. ఆరోగ్యంగా ఉన్న మనిషి ప్రాణం కేవలం డ్రైవర్ వాహనం నడిపే విషయంలో వహించే నిర్లక్ష్యం వలన జరుగుతోందని ఆ నిర్లక్ష్య మహమ్మారి నుంచి డ్రైవర్లను బయటకు రమ్మని తెలియజేయడం జరిగింది. అనంతరం జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మోటార్ వాహనాల చట్టం 1989 రూల్ 185 నందు సవరణ చేసిన క్లాజ్ (G) నందు పొందుపరచబడిన 32 నిబంధనల గురించి డ్రైవర్లకు తెలియజేశారు. పేరెంట్స్ కమిటీ తీసుకోవాల్సిన బాధ్యతలను కూడా గుర్తు చేశారు. అనంతరం మోటార్ వాహనాల తనిఖీ అధికారి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ముఖ్యంగా స్కూలు బస్సులు, కాలేజీ బస్సులు నడిపే డ్రైవర్లు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించమని నేత్ర పరీక్షలు విధిగా ఎప్పటికప్పుడు చేయించుకోవాలని తెలియజేశారు. మోటార్ వాహనాలు తనిఖీ అధికారి శ్రీ శ్రీనివాస రావు మాట్లాడుతూ నూతనంగా వచ్చే వాహనాల్లో ఉన్న ఫైర్ సేఫ్టీ ప్రొటెక్షన్ డివైస్ గురించి మరియు వాహన సాంకేతిక అంశాలని కూలంకుశంగా వివరించారు. మోటారు వాహనాల తనిఖీ అధికారి అతికా నాజ్ మాట్లాడుతూ ప్రమాదం జరిగినప్పుడు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిని సత్వరమే గోల్డెన్ అవర్ లోగా ఆస్పత్రికి తరలించాలని మంచి సమరిటన్ (గుడ్ సమరిటన్) లా వ్యవహరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నిఘా మోటార్ వాహనాల తనిఖీ అధికారులు మోహన్ కుమార్, వెంకటరమణ నాయక్, మరియు ఆంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు.

# యల్.బి.ఆర్.సి.ఇ లో లక్ష్య-2కె25 పోటీలు





**మైలవరం,జనవరి 25 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి కాలేజ్ లో 18వ సాంకేతిక మరియు సాంస్కృతిక ఉత్సవం లక్ష్య-2K25 శనివారం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా సాంకేతిక విభాగంలో మేధ, సృజన ,ప్రజ్ఞ , ఉద్భావన , రంగ మార్తండ ,ఓజాస్ మరియు సాంస్కృతిక విభాగంలో(డాన్స్, మూకాభినయం , పాటల పోటీలు మొదలగునవి) మొదలగు ప్రత్యేక విభాగాలలో పోటీల తో కలిపి మొ-త్తం 62 విభాగాలలో పోటీ లు జరిగాయి. లక్ష్య-2K 25 కన్వీనర్లు ఏరోస్పేస్ విభాగాధిపతి డా.పి.లోవ రాజు, మరియు ఎమ్ .బి.ఏ విభాగాధిపతి డా.ఏ.ఆదిశేషారెడ్డి ఆహుతులను స్వాగతించి ఈ కార్యక్రమ ముఖ్యాంశాలను వివరించారు. 62 విభాగాలలో మొత్తం 1832 మంది వివిధ విశ్వ విద్యాలయాల నుంచి విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్ బి ఆర్ సి ఇ కో-ఫౌండర్ అండ్ హానరరీ చైర్మన్ లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఉద్యోగ అవకాశాలకు అనుగుణంగా కావల్సిన శక్తి సామర్థ్యాలను పెంపొందించుకోవా లని, అలాగే లీడర్ షిప్ క్వాలిటీస్ ను అభివృద్ధి చేసుకుంటూ అన్ని అంశాలలో నైపుణ్యతను మెరుగుపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి గెస్ట్ అఫ్ హానర్ గా సుంకర రాజేష్ , హెచ్ సి ఎల్ (HCL), హెచ్ ఆర్ మేనేజర్ (HR Manager) విజయవాడ మాట్లాడుతూ పరిశ్రమలు-విద్యార్థుల నైపుణ్యాలు అనే అంశంపై సోదాహరణంగా వివరించారు. పరిశ్రమలలో ఇంటర్న్ షిప్ లు చేయడం వల్ల విద్యార్థుల నైపుణ్యాలు మెరుగువుతాయని మరియు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ప్రస్తుత కంపెనీ విధి విధానాలను అనుసరించి విద్యార్థులు ఆ దిశగా అడుగులు వేయాలన్నారు. ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు ప్రసంగిస్తూ ఈ కార్యకమానికి ఆంధ్ర , తెలంగాణ రాష్ట్రాల లోని ప్రముఖ విద్యా సంస్థల నుంచి 700 మందికి పైగా విద్యార్థులు విచ్చేశారని మరియు ప్రతి ఒక్కరు సృజనాత్మక శక్తిని పెంపొం దించుకొని ఎంచుకున్న రంగాలలో నిష్ణాతులు కాగలరని ఆకాంక్షించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలకోసం శ్రమించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. సాంస్కృతిక విభాగంలో ఆయా అంశాల లో నిర్వహించిన పోటిలలో 260 మంది విద్యార్థులు బహుమతులు గెలుచుకు న్నారు. వివిధ పోటీలలో విజేతలకు 5 లక్షల రూపాయల నగదు పురస్కారాల తో పాటు మెరిట్ సర్టిఫికెట్స్ అందచేశా రు. అనంతరం సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఎంతగానో అలరించాయి. విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాసరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా. బి . రమేష్ రెడ్డి, ఏరోస్పేస్ విభాగాధిపతి డా. పి.లోవరాజు, ఎమ్.బి.ఏ విభాగాధిపతి డా.ఎ.ఆదిశేషారెడ్డి,వివిధ కళాశాల నుంచి విచ్చేసిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుడివాడలో ఘనంగా ఓటర్ల దినోత్సవం

● ఓటు ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలి.. దేశ భవిష్యత్తును నిర్దేశించేది ఓటర్లే : ఆర్డిఓ బాలసుబ్రమణ్యం









**గుడివాడ,జనవరి 25 (వార్తాప్రభ) :** దేశ భవిష్యత్తు నిర్దేశించేది ఓటర్లని, అలాంటి ఓటు హక్కు విలువను ప్రతి ఒక్కరు గుర్తించాలని గుడివాడ ఆర్డిఓ బాలసుబ్రమణ్యం అన్నారు. గుడివాడ పట్టణంలో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా గుడివాడ ఆర్డీవో కార్యాలయం నుండి ఎస్పీఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాల వరకు అధికారులు మరియు విద్యార్థులు ఓటు విలువపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్పీఎస్ మున్సిపల్ పాఠశాల ప్రాంగణంలో ఆర్డీవో బాలసుబ్రమణ్యం మరియు అధికారులు, విద్యార్థులు ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆర్టీవో బాల సుబ్రమణ్యం మాట్లాడుతూ ఓటర్లే దేశ భవిష్యత్తులను నిర్దేశిస్తారని, అలాంటి ఓటు విలువను దేశంలోని ప్రతి పౌరుడు గుర్తించాలనీ, విలువైన ఓటును ఎన్నికల్లో నిష్పక్షపాతంగా వెయ్యాలని ఆర్డిఓ అన్నారు. ఓటర్లలో చైతన్యం కలిగించేలా దేశవ్యాప్తంగా ఎన్నికల సంఘం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ క్రమంలో 365 రోజులు ఓటర్ల దరఖాస్తు మరియు మార్పులు చేర్పులకు ఎన్నికల సంఘం అవకాశం కలిగించింది అన్నారు. అనంతరం సీనియర్ ఓటర్లను ఆర్డిఓ బాలసుబ్రమణ్యం అధికారులు సత్కరించారు. ఓటు హక్కు ప్రాధాన్యత పై ఇటీవల విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు అధికారులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామకోటేశ్వరరావు, అసిస్టెంట్ కమిషనర్ పి, శ్రీనివాస్, టూ టౌన్ సీఐ చిన్ని నాగ ప్రసాద్, ఆర్డిఓ కార్యాలయ ఏ.వో. బాలాజీ, డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మి, ఆర్.ఐ నాగబాబు, ఎం.ఈ.ఓ బాలాజీ, గురురాజు హోమియో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాదేవి, కళాశాలలు మరియు పాఠశాలల విద్యార్థులు అధ్యాపకులు, రెవెన్యూ అధికారులు వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు.. :** భారత రాజ్యాంగం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా గుడివాడ పట్టణ స్థానిక టీట్కో కాలనీలో ఆ మహానుభావుడికి పాలాభిషేకం చేసి నివాళులు అర్పించిన గుడివాడ పట్టణ బిజెపి నాయకులు.. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ బిజెపి అధ్యక్షులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ గారు రాజ్యాంగం రాయడం వల్ల కుల మతాలు అతీతంగా భారతదేశం ఎంతో అభివృద్ధి పొందుతుందంటే ఆ మహానుభావుడు వల్లే భారతదేశంలో ఉన్న ప్రతి పౌరుడు అలాంటి నాయకుడిని స్మరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా అధ్యక్షులు దేవరపల్లి చిన్న, మహిళ మోర్చా అధ్యక్షురాలు బోనం గోపిక, రుద్రపాటి హంసలేఖ, రీటా, చరణ్, మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

**పెదపారుపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో.. :** ప్రలోభాలకు తల ఒగ్గకుండా నిర్భీతి గా ప్రతి పౌరుడు ఓటు హక్కు ను వినియోగించుకోవాలని.. అప్పుడే ప్రజా స్వామ్యం పరిఢ విల్లుతుందని పెదపారుపూడి ఈఓ పిఆర్ఓడి వంగా శ్రీనివాస్ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలం లోని భూషణగుళ్ల మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల లో జరిగిన కార్యక్రమం లో ఈఓ పిఆర్ఓడి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజరైన వారితో.. విద్యార్థులతో ఓటు ప్రతిజ్ఞ చేయించి.. గ్రామంలో ఎక్కువ సార్లు ఓటు ను వినియోగించు కున్న వయోవృద్ధులు మాజీ సర్పంచ్ కొల్లి రాధాకృష్ణయ్య, దేవినేని సుబ్బమ్మ లతో పాటుగా కొత్తగా ఓటు హక్కు పొందిన రాయపల్లి నాగ శ్యామ్ వర్ధన్ లను దుశ్శాలువాలతో సత్కరించారు. ఓటు వినియోగం పై వక్తృత్వ పోటీల్లో విజేతలు గా నిలిచిన విద్యార్థులు గోగం నరేష్, దేవరకొండ జస్సిక లకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి, ఉపాధ్యాయులు సుధాకర్, పంచాయతీ కార్యదర్శి షేక్ హసన్ షరీఫ్, గ్రామ విద్యా మరియు సంక్షేమ సహాయకులు రాజారావు, విఆర్ ఓ దానియేలు, ఇంజినీరింగ్ సహాయకులు నాగరాజు,అంగన్వాడీ వర్కర్ రాయపల్లి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

**చౌటపల్లి శాఖ గ్రంథాలయం నందు.. :** గుడివాడ రూరల్ మం॥ చౌటపల్లి శాఖ గ్రంథాలయం నందు 15 వ, భారత జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడమైనది. తొలుత గ్రంథాలయ నిర్వాహకులు జి. రత్న చంద్ర గ్రంథాలయ సిబ్బంది మరియు పాఠకులచే జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేయించడమైనది. 1950 సం.లో భారత ఎన్నికల సంఘం (ఈసిఐ) స్థాపించిన రోజును గుర్తు చేసుకుంటూ 2011 నుండి కేంద్ర ప్రభుత్వం ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తుందని అన్నారు. దేశ భవిష్యత్తు యువత పై ఆధారపడి ఉన్నందున వారిని ఓటింగ్ వైపు ప్రోత్సాహించేలా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం యువతకు "జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రాముఖ్యత" అను అంశంపై నిర్వహించిన చర్చా పోటీల విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, చిన్నారులు పాల్గొనడమైనది.

# శ్రీ ద్వారకా సాయి సేవా సమితి వారిచే అన్నదానం..



**గుడివాడ,జనవరి 25 (వార్తాప్రభ) :** శ్రీ ద్వారకా సాయి సేవా సమితి వారిచే మన బాలరాముడు మరల మన అయోధ్యలో కొలువై సంవత్సరం అయినందున ఆ వార్షికోత్సవ సందర్భముగా.. అంతేకాకుండా శ్రీ ద్వారకా సాయి సేవా సమితి ప్రతినెల 25వ తారీఖున నారాయణ సేవ కార్యక్రమముగా చేపడుతుంది. శనివారం అన్నదాన కార్యక్రమం బంటుమిల్లి రోడ్ లో మా సభ్యురాలు కోటా అనసూయమ్మ జ్ఞాపకార్థం 200 మందికి అన్నదానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ ద్వారకా సాయి సేవ సమితి ప్రెసిడెంట్ దండమూడి సీతారామస్వామి, వైస్ ప్రెసిడెంట్ మరీదు శ్రీనివాసరావు, సెక్రెటరీ నారాయణమూర్తి, కోశాధికారి లక్ష్మి, కార్యవర్గ సభ్యులు నాగేశ్వరమ్మ, అరుణ వెంకటలక్ష్మి ఇతర భక్త బృందం మరియు శ్యాము, సాయి ఇతర సభ్యులు అనసూయమ్మ గారి కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. అదే విధంగా శ్రీ ద్వారకా సాయి సేవా సమితి ఆధ్వర్యంలో సురా బత్తులబత్తుల వెంకట లక్ష్మి గారి ఆధ్వర్యంలో ప్రతినెల 25వ తారీకున ఈ కార్యక్రమం చేపట్టపడుతుంది.

# స్వల్ప ఆనందం కొరకు బంగారు భవిష్యత్తును వదులుకోవద్దు

● కృష్ణ యూనివర్సిటీ రెక్టర్ ఎంవీ బసవేశ్వర రావు



**విస్సన్నపేట,జనవరి 25 (వార్తాప్రభ) :** స్థానిక సిద్ధార్థ విద్యాసంస్థల ఇంటర్ విద్యార్థుల యాన్యువల్ ఫంక్షన్ కార్యక్రమానికి కృష్ణా యూనివర్సిటీ రెక్టర్ ఎంవీ బసవేశ్వర రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో ఇష్టంగా చదువుకొని కన్నవారికి సొంత ఊరికి బోధించిన ఉపాధ్యాయులకు చదువు నేర్చుకునే శ్రీ సిద్ధార్థ విద్యా సంస్థలకు మంచి పేరు తేవాలని ఆయన అన్నారు. సిద్ధార్థ విద్యా సంస్థల అధినేత మేడా మోహనరావు మాట్లాడుతూ కొంత ఆనందాన్ని మీరు వదులుకుంటే జీవితకాలం మీతో పాటు మీ తల్లిదండ్రులు కూడా సంతోషంగా ఉంటారని తద్వారా విద్యాసంస్థ కు కూడా మంచి పేరు తెచ్చిన వారవుతారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎం సత్యనారాయణ విశ్రాంత ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ముంగా జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులు, వృద్ధుల సౌకర్యార్థం వీల్ చైర్లు విరాళం





**తిరుపతి,జనవరి 25 (వార్తాప్రభ) :** తిరుపతి రైల్వే స్టేషన్ మెయిన్ గేటు వద్ద శనివారం ఉదయం స్పర్శ ఆసుపత్రి అధినేత డాక్టర్ హరిబాబు మూడు వీల్ చైర్లను శ్రీ బాలాజీ రైల్వే లైసెన్స్ డ్ కూలీ పోర్టర్స్ సంఘ్ గౌరవ అధ్యక్షుడు కుప్పాల గిరిధర్ కుమార్ సమక్షంలో రైల్వే కూలీ పోర్టర్లకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు కుప్పాల గిరిధర్ కుమార్ , డాక్టర్ హరిబాబులు మాట్లాడుతూ ప్రతినిత్యం తిరుపతికి వేలాది మంది భక్తులు, యాత్రికులు వస్తుంటారు వారిలో వికలాంగులు,వృద్ధులకు సౌకర్యార్థం వీల్ చైర్ ద్వారా రైలు వద్దకు సునాయాసంగా వెళ్ళే అవకాశం ఉంటుందన్నారు. అందించడం జరిగిందన్నారు. రైల్వే పోర్టర్లు, కూలీలు ఇక్కడికి వచ్చే ప్రయాణీకుల్లో వృద్ధులు, వికలాంగులు,నడవలేని వారికి అందుబాటులో ఉండి వీల్ చైర్ ద్వారా రైలు వద్దకు తీసుకెళ్ళాలని సూచించారు. అదేవిధంగా వీల్ చైర్లు కావాల్సిన వారికి రైల్వే పోర్టర్,కూలీ సంఘంలోని వారి ఫోన్ నెంబర్లను బోర్డు పై రాసి అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ రైల్వే లైసెన్స్ డ్ కూలీ పోర్టర్స్ సంఘ్ అధ్యక్షుడు షణ్ముగ రెడ్డి,కార్యదర్శి ఓబుల్ రెడ్డి, ఆంజనేయులు, కుమార్, గోవింద రాజులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గాల సంక్షేమానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే రాము

● మీకోసం మీ వెనిగండ్ల పర్యటనలో.. కార్మిక వర్గాలతో.. ఎమ్మెల్యే రాము చిట్ చాట్.. ఎమ్మెల్యే రాముతో సెల్ఫీలు దిగిన కార్మికులు..



**గుడివాడ,జనవరి 25 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గ పరిధిలోని కార్మిక వర్గాల సంక్షేమానికి తాను అన్ని విధాలుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శనివారం ఉదయం గుడివాడ పట్టణంలో మీ కోసం మీ వెనిగండ్ల పర్యటనను ఎమ్మెల్యే రాము నిర్వహించారు. పట్టణంలోని సత్యనారాయణపురం, గౌరీ శంకరపురంలో ఎమ్మెల్యే రాము తన పర్యటన నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో సమస్యలపై స్థానికులతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు. పర్యటనలో భాగంగా ఏలూరు రోడ్డు లోని ఆర్కే కాంప్లెక్స్ వద్ద ముఠా కార్మికులతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు. ఈ సందర్భంగా కార్మికులు పలు విషయాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కార్మికులతో అరగంట పాటు మాట్లాడిన ఎమ్మెల్యే.. కార్మిక వర్గాలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్మిక వర్గాల శ్రేయస్సుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఈ పర్యటనలో టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, ఎమ్మెల్యే రాము వ్యక్తిగత సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలలో సత్తా చాటిన శ్రావణ లక్ష్మి



**గన్నవరం,జనవరి 25 (వార్తాప్రభ) :** పవర్ లిఫ్టింగ్ జాతీయ పోటీలు జనవరి 19 నుండి 22 వరకు దళి రజార చతిస్గడ్ లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించినట్లు ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ తెలిపారు. జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ అమరావతి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ తరపున పోటీ చేసిన క్రీడాకారులు మహిళ విభాగం నుండి 34 మంది క్లోరీడాకారిణులు, పురుషుల విభాగం నుండి 39 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగిందని అన్నారు. ఇందులో రాష్ట్రం నుంచి సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మాస్టర్స్ క్యాటగిరీలలో పాల్గొన్న క్రీడాకారులు ఉత్తమ ప్రతిభను ఘనపరిచి రాష్ట్రానికి మెడల్స్ తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా గన్నవరం నియోజకవర్గం కేసరపల్లి గ్రామానికి చెందిన ఈ శ్రావణ లక్ష్మి 69 కేజీల కేటగిరీలో బ్రాంచ్ మెడల్ సాధించినట్లు, అలాగే ఉమెన్ క్యాటగిరిలో సిహెచ్ కావ్య 43 కేజీ, బ్రాంజ్ మెడల్, మనీ 47 కేజీ కేటగిరిలో బ్రాంచ్ మెడల్, ఏ పూర్వజ 52 కేజీ కేటగిరిలో గోల్డ్ మెడల్, వందన 52 కేజీ కేటగిరిలో బెంజ్ మెడల్ 69 కేజీ క్యాటీరిలో పి శిరీష గోల్డ్ మెడల్, మెడల్ సీనియర్ కేటగిరి, 76 కేజీ కేటగిరిలో ఆశాజ్యోతి సిల్వర్ మెడల్ 76 కేజీ కేటగిరి జూనియర్లో వీ రేవతి 84 కేజీ కేటగిరీలో ఎం తేజస్వి గోల్డ్ మెడల్ మెన్ కేటగిరిలో52 కేజీ కేటగిరి వీ శరత్ బ్రాంజ్ మెడల్ 93 కేజీ కేటగిరిలో జి సురేష్ సిల్వర్ మెడల్ 105 కేజీ క్యారియర్ లో తేజశన్ముఖ గోల్డ్ మెడల్ 120 కేజీ కేటగిరిలో హేమ సుందర్ గోల్డ్ మెడల్ ప్లస్ 120 కేజీ కేటగిరిలో సావిత్రెహు గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది ఓవరాల్ గా ఉమెన్ క్యాటగిరి ఛాంపియన్షిప్ రన్నర్స్ గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నిలవగా మెన్ క్యాటగిరిలో ఓవరాల్ ఛాంపియన్షిప్ సెకండ్ రన్నర్స్ గెలుపొందారు వీరిని రాష్ట్ర అమరావతి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కార్యదర్శి సిహెచ్ మహేష్, దొడ్డ దినేష్ బాబు లు క్లోరీడాకారులను అభినందించారు.

# ఎమ్మెల్యే రాము స్ఫూర్తితో.. "సింగవరపు" సేవా కార్యక్రమాలు



**గుడివాడ,జనవరి 25 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి పరిశ్రమలు తేవడానికి వెళ్లిన దావోస్ పర్యటన విజయవంతమైన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆశీస్సులతో కృష్ణాజిల్లా కళింగ సాధికారిక కమిటీ అధ్యక్షులు సింగవరపు ప్రభాకర్ రావు సేవా నిరతిని చాటారు. గుడి వాడలో ఉన్న అన్నా క్యాంటీన్ కు శనివారం వచ్చిన ప్రజలకు ఉచిత భోజన వసతిని కల్పించేందుకు సుమారు 400 మందికి అన్నా క్యాంటీన్ టోకెన్లు సొంత ఖర్చులతో అందజేశారు. సి.ఎం చంద్రబాబు అధికారంలోకి వచ్చిన 8 నెలల గడవక ముందే రాష్ట్ర అభివృద్ధికి ఇతర దేశాల నుండి పెట్టుబడులు పెట్టేందుకు అందరూ ఆసక్తి కనబరి స్తున్నారన్నారు. దావోస్ పర్యటన సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి చాలామంది ప్రముఖ కంపెనీలు ముందుకు రావడం హర్షణీయమన్నారు. వచ్చే నాలుగేళ్ల కాలంలో అమరావతిని ప్రపంచం గర్వించదగ్గ నగరంగా చంద్రబాబు తీర్చిదిద్దుతారనీ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో థాలీ బచావో

**అమలాపురం,జనవరి 25 (వార్తాప్రభ) :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరు కార్యాలయం ఎదురుగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులుకొండేటి చిట్టిబాబు ఆధ్వర్యంలో పీసీసీ పిలుపుమేరకు థాలి బచావో కంచాలు మోగిస్తూ నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చిట్టిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు మరియు ఇచ్చిన హామీలలో ఒక పెన్షన్ తప్ప ఏ ఒక్క హామీ అమలు పరచలేదని స్కూల్ కి వెళ్లే ప్రతి విద్యార్థి 15000, ప్రతి మహిళకు నెలకు 1500, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి రైతుకు ఏటా 20 వేల ఆర్థిక సహాయం, 20 లక్షల ఉద్యోగాలు, నెలకు 3000 నిరుద్యోగ భృతి, ఇలా ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏమీ నెరవేర్చలేదని అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అవుతున్న పెన్షన్ హామీ తప్ప మిగతావి ఏమి ప్రజలకు చేయలేదని అన్నారు. త్వరలో ప్రతి నియోజకవర్గంలో థాలి బచావో కార్యక్రమాలు చేస్తామని ప్రజలకి కూటమి బూటకపు హామీలు నెరవేర్చలేదని నిరసన కార్యక్రమం ద్వారా తెలియపరుస్తామని హెచ్చరించారు.

**IN THE COURT OF 1St ADDL, DISTRICT JUDGE : KRISHNA MACHILIPATNAM**

M.V.O.P.27 OF 2024

Between :

**Meka Sambasiva Rao** ---Petitioner

And

**1) Manda Rajesh**
**2) Cheduri Venkatesh**
**3) Cholamandalam MS General Insurance Co.Ltd. Rep. by its Manager, Vijayawada** ---Respondents

To, Respondent 2 : Cheduri Venkatesh S/o Veera Venkata Satyanarayana Murthy R/o. Door No.17-6-1, Mentevari Street, Near Venkateswara Swamy Temple, BHIMAVARAM, Bheemavaram Mandal, West Godavari District, 534201. owner of mahindra van AP 39PF1299.

పై నెంబరు O.P.లో 2వ రెస్పాండెంటు అయిన మీ హాజరు నిమిత్తం ది. 31-01-2025నకు వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం॥10.30ని॥లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయముగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంధములు జరిపించబడునని యిందుమూలముగా తెలియజేయటమైనది.

**(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)**
**వాయిదా తేది : 31-01-2025**

**ఇట్లు**
**సిహెచ్. గోపికృష్ణ**
**పిటీషనర్ తరుపున**
**న్యాయవాది, మచిలీపట్నం**

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188